


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 2, ఆగష్టు 2025 | 16 పేజీలు


జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సృష్టిలో తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఏ రంగంలోనైన గురువులు విద్యను అందిస్తారు. వారు సమాజానికి చెప్పిందే.. వారు ఆచరిస్తారు. ఇక్కడ అలా కాదు సర్కార్ బడి.. మన ఊర్లో ఉండాలి.. మన ఇంటి పక్కనే ఉండాలన్న భావనలో కొంత మంది గురువులు (ఉపాధ్యాయులు) జిల్లా కలెక్టర్ ఆధేశాల మేరకు జిల్లా విద్యాధికారి జిల్లాలోని 16మండలాల పరిధిలో అడ్జస్ట్‌మెంట్.. సర్ప్లలెస్ పోస్టుల్లో నియమించడం కోసం జిల్లా వ్యాప్తంగా గత నెల 18వ తేదిన 123 మంది ఉపాధ్యాయుల లిస్టును తయారుచేసి, ఆమోదించి, ఆయా మండలాల విధ్యాశాఖ అధికారులకు పంపించి నప్పటికి 31జూలై నాటికి ఇంక 17మంది ఉపాధ్యాయులు ఆ పాఠశాల నుండి బయట అడుగు పెట్టమని ససేమిర అంటున్నారు. దీనితో జిల్లా కలెక్టర్ ఆధేశాలు బేఖాతరు అయ్యాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గత నెల 18న విడుదల చేసిన ఉపాధ్యాయుల జాబితా

2 లో..

## విద్యాశాఖలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు

# బేఖాతర్..

### సర్ప్లలెస్ పోస్టులలో స్కూల్ నుండి రిలీవ్ గానీ 17మంది ఉపాధ్యాయులు..



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు మెగా వాలీబాల్ టోర్నమెంట్‌క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుమాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పై యువతకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా ప్రారంభించారు.



2 లో..

# ఓటమి గెలుపునకు నాంది..

క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది

క్రీడల ద్వారానే చెడు వ్యసనాలకు చెక్

ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేయాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్


అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29 వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి,సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు

మండల ప్రజా పరిషత్ అధికారులు–బీర్‌పూర్ మండల కేంద్రం


## భూ సర్వే పైలట్ ప్రాజెక్ట్‌కు రికార్డులు..



నక్ష సేత్వర్ ఏర్పాటు : కలెక్టర్ సత్యప్రసాద్

2వ పేజీలో...




అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు

ధర్మపురి మండల ప్రజలు.. జగిత్యాల జిల్లా

# విద్యాశాఖలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

## సర్ప్లెస్ పోస్టులలో.. స్కూల్ నుండి రిలీవ్‌గానీ 17మంది ఉపాధ్యాయులు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** సృష్టిలో తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఏ రంగంలోనైన గురువులు విద్యను అందిస్తారు. వారు సమాజానికి చెప్పిందే.. వారు ఆచరిస్తారు. ఇక్కడ అలా కాదు సర్కార్ బడి.. మన ఊర్లో ఉండాలి.. మన ఇంటి పక్కనే ఉండాలన్న భావనలో కొంత మంది గురువులు (ఉపాధ్యాయులు) జిల్లా కలెక్టర్ ఆధేశాల మేరకు జిల్లా విద్యాధికారి జిల్లాలోని 16మండలాల పరిధిలో అడ్జస్టమెంట్.. సర్ప్లెస్ పోస్టుల్లో నియమించడం కోసం జిల్లా వ్యాప్తంగా గత నెల 18వ తేదిన 123 మంది ఉపాధ్యాయుల లిస్టును తయారుచేసి, ఆమోదించి, ఆయా మండలాల విధ్యాశాఖ అధికారులకు పంపించినప్పటికి 31జూలై నాటికి ఇంక 17మంది ఉపాధ్యాయులు ఆ పాఠశాల నుండి బయట అడుగు పెట్టమని ససేమిర అంటున్నారు. దీనితో జిల్లా కలెక్టర్ ఆధేశాలు బేఖాతరు అయ్యాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తునాననరు. విద్యసంవత్సరం ప్రారంభమై 50రోజులు కావస్తున్నప్పటికి అనేక జిల్లా పరిషత్ పాఠశాలల్లో యుపిఎస్ స్కూల్‌లలో సంఖ్యలేనికాడ సబ్జెక్టు టీచర్లు, సంఖ్య ఉన్న కాడా.. సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతుండడంతో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ అధేశాల మేరకు జిల్లా శాఖ అధికారులు అడ్జస్టమెంట్.. సర్ప్లెస్ పోస్టులలో నియమకాలు చేసేందుకు చర్యలు చేపట్టారు. 15రోజులు గడిచినప్పటికి పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య లేని పాఠశాలల నుండి బయటకు కదలడానికి, అదే మండలంలోని పక్క పాఠశాలకు వెళ్లడానికి అనేక కారణాలను చేబుతున్నారని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు వాపోతున్నారు. జమ్మికుంట మండలంలో 14మంది సర్ప్లెస్ పోస్టులలో ఉపాధ్యాయులను నియమించడానికి జిల్లా విద్యాశాఖ నుండి వారిని రిలీవ్ చేసి, సమీపాన ఉన్న మరో పాఠశాలకు నియమాకం చేయమంటూ వచ్చిన అధేశాలతో ఎట్టకేలకు 10మంది ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులు ఉన్న పాఠశాలలకు వెళ్లి అక్కడ జాయిన్ అయ్యారు. ఇది ఇలా ఉండగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల, బాలికల పాఠశాల నుండి మండలంలోని బయటి పాఠశాలకు వెళ్లడానికి ఆ ఉపాధ్యాయులు మొరయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఒక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య జూలై 31నాటికి 300లోపే ఉన్నారు. ఆ పాఠశాలలో 20మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అందులో తెలుగు సబ్జెక్టుకు ముగ్గురు, ఇంగ్లీష్‌కు నలుగురు, మ్యాస్‌కు ముగ్గురు, పిజికల్ సైన్స్‌కు ముగ్గురు ఉపాధ్యాయులు, సోషల్ సబ్జెక్టుకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారంగా



ఈ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కేవలం 11మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలి. ఇంగ్లీష్ సబ్జెక్టు బోదించడానికి మండలంలోని బయటి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికి ఈ పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు విద్యార్థుల సంఖ్య ప్రకారంగా ఇద్దరు మాత్రమే ఉండాలి. అలాంటిది ఒక సబ్జెక్టుకు నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ పాఠశాలకు మండలంలోని వావిలాల ప్రభుత్వ పాఠశాల నుండి అడ్జస్టమెంట్‌లో అదనంగా మరో ఉపాద్యాయుడు ఇక్కడకు వచ్చి ఈ పాఠశాలలో జాయిన్ అయ్యారు. ఇదే నిబంధన ఈ పాఠశాలలో పనిచేస్తున్న అదనపు ఉపాధ్యాయులు వర్తించజదా..? అదనంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పక్కన ఉన్న పాఠశాలలకు అడ్జస్టమెంట్ చేసినప్పుడు ఎందుకు వీరు రిలీవ్ కావడంలేదని గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీలు ప్రత్యేక చొరవ తీసుకుని జమ్మికుంట మండలంతో పాటు మరికొన్ని మండలాలలో జిల్లా అధికారులు ఇచ్చిన ఆధేశాలను బేఖాతరు చేసిన 17మంది ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే సబ్జెక్ట్‌ల వారిగా ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు మిగతా 17మంది ఉపాధ్యాయులను రిలీవ్ చేసి అధేశించిన పాఠశాలలకు వెళ్లి జాయిన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ డివిజన్‌లోని ఏడు మండలాల విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది

### ఓటమి గెలుపుకు నాంది.. క్రీడల ద్వారానే చెడు వ్యసనాలకు చెక్

### ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేయాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు మెగా వాలీబాల్ టోర్నమెంట్‌క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుమాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పై యువతకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్ సూచికగా బెలూన్ల ను కి వదిలి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా పోలీసులకు మరియు యువతకు సత్సంబంధాలు మెరుగుపరచాలని జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందని గడిచిన కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్, సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారిని ఈరోజు జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు అవగాహన పెంచే ఉద్దేశ్యంతో, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతను సరైన మార్గంలో ఉంచాలనే లక్ష ్యంతో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందని అన్నారు. యువత తమ ఆలోచనలు సరైన దిశలో వినియోగించుకోవాలని, సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని సూచించారు. టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో కృషి చేయాలని సూచించారు. యువకులు చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగాలు సంపాదించి, తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువత చే మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉంటామని అదేవిధంగా తమ చుట్టుపక్కల ఉండే వారికీ మాధకద్రవ్యాల వినియోగం వాళ్ళ కలిగే అనర్థాల గురించి వివరిస్తామని,జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేపించారు. ఈ యొక్క కార్యక్రమం లో ఎస్ బి డిఎస్పీ వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ, జగిత్యాల ,మెట్పల్లి డిఎస్పీ లు రఘు చందర్,రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,వేణు, సైదులు, డి సి ఆర్ బి ఎస్ బి సి సి ఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్, శ్రీనివాస మరియు సి.ఐ లు, అనిల్ కుమార్ సుధాకర్, కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,సురేష్ ,మరియు ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.











## కోమన్ పల్లి రైతులతో ముఖాముఖి..

### భూ సర్వే పైలట్ ప్రాజెక్ట్ కు రికార్డులు నక్ష సేత్వర్ ఏర్పాటు... : జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**బీర్ పూర్ ప్రభాతవార్త :** తెలంగాణ రాష్టం ప్రతిష్టాత్మకంగా భావించి అన్ని గ్రామాలకు మ్యాప్లను ఏర్పాటు చేయుట కొరకు భూ సర్వే ను నిర్వహించడం కోసం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంచుకున్న గ్రామాలలో బీర్పూర్ మండలంలోని కొమన్ పల్లి గ్రామం ఒకటి. బీర్పూర్ మండలం కోమనపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా రీ సర్వే కోమనపల్లి గ్రామమునకు భూ రికార్డులు నక్ష సేత్వార్ కల్పించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. శుక్రవారం రోజున మండలం లోని కొమనపల్లి గ్రాామ పైలట్ ప్రాజెక్ట్ (రీ సర్వే) పై తెలంగాణ. రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాల మేరకు. జిల్లా కలెక్టర్ కొమన్ పల్లి గ్రామ రైతులతో ముఖా ముఖి చర్చించారు. పైలట్ ప్రాజెక్ట్ గురించి రైతుల యొక్క సూచనలు తెలుసుకోవడం జరిగినది. ఇటువంటి తగాదాలు లేకుండా భూ సర్వే నిర్వహిస్తున్నట్టు ఎవరికీ ఎటువంటి అపోహలు ఉండకూడదని ఎవరి పట్ల పక్షపాత ధోరణి లేకుండా భూ సర్వే పకడ్బందీగా నిర్వహించినట్టు ఇందులో గ్రామానికి సంబంధించి సర్వేలో భూముల గురించి రెవెన్యూ అధికారులు రైతులతో చర్చించి సందేహాలు నివృత్తి చేస్తారని తెలిపారు. కలెక్టర్ గ్రామానికి సంబంధించి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయు సమయంలో ఈ.ఈ ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులను కెనాల్ మరియు రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ రీసర్వే చేసినందుకు రికార్డు లేని గ్రామాలకు నక్షా, సేత్వర్ కల్పిస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల, ఏ.డి సర్వే వెంకటరెడ్డి, తహసీల్దార్ సుజాత బీర్పూర్, ఆర్ ఐ శ్రీనివాస్,ఈ.ఈ ఇరిగేషన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి,ఆగస్టు01: ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) నిరుపేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో అర్హులైన 21 మంది లబ్ధిదారులకు 7 లక్షల 35 వేల విలువ గల ముఖ్యమంత్రి సహయ నిది చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఈ ప్రాంతంలో అనేక మందికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు ఎల్ ఓసిలను కూడా అందజేయడం జరుగుతుందన్నారు, గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికీ ఇసుక, మట్టి కొరత లేకుండా చూడాలన్నారు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికి మట్టి కొరత లేకుండా చూడాలని తాసిల్దార్ శ్రీనివాస్ ను ఆదేశించారు.లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేసుకుని దసరా వరకు గృహప్రవేశం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్ ,ముస్కు ముకుంద రెడ్డి దూది శ్రీనివాస్ రెడ్డి,నేతికుంట జలపతి, ఇందూరి మధు,ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలకృష్ణ రెడ్డి, బండారి శేఖర్, ఎగోలపు శ్రీనివాస్ తాసిల్దార్ శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

## 45 వాహనాలు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి మండల కేంద్రంలో శుక్రవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగాయి. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 45 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 43 బైకులు, 02 ఆటోలు ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.షీ టీం ఇన్‌స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాల గురించి విద్యార్థినులకు వివరించారు. ముఖ్యంగా అమ్మాయిలు తమ ఫోటోలను నమ్మి ఎవరికీ పంపవద్దని, అలా పంపిన ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. ఆకతాయిల వేధింపులకు గురైతే భయపడకుండా ధైర్యంగా షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. షీ టీమ్‌లో ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలను గురించి అవగాహనా కల్పించారు. చాలా వరకు ప్రమాదాలు రోడ్డు నియమాలను పాటించకపోవడం వలన జరుగుతున్నాయని తెలిపారు. అందువలన ప్రజలు తమవంతు భాద్యతగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, విద్యార్థులు, అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి, శ్రీలత, పుల్లయ్య, ప్రదీప్ కుమార్ లతో పాటు దాదాపు 150 పోలీసు అధికారులు, సిబ్బంది తో పాటు 500 మంది స్థానికులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులతో వివాహిత ఆత్మహత్య

### -నలుగురిపై కేసు నమోదు

మానకొండూర్, ప్రభాతవార్త:

అత్తింటి వారి అదనపు కట్నం వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామంలో చలగంటి హేమలత (21) అనే వివాహిత మృతి చెందింది. శుక్రవారం మానకొండూరు సిఐ. సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం మెట్ పల్లి గ్రామానికి చెందిన కొయ్యడ సమ్మక్క సంపత్ దంపతులకు కూతురు హేమలత, కుమారుడు రఘు ఉన్నారు. కూతురు హేమలతను మానకొండూరు మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన చలగంటి నాగయ్య తో మర్చి 2020 సంవత్సరంలో పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. హేమలతను భర్త నాగయ్య, అత్త పోచమ్మ, ఆడబిడ్డలు ఆర్. స్వరూప( వెల్ది ), ఎలకపల్లి కొమరమ్మ వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన వీరు నలుగురు కొంతకాలంగా అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నారని తల్లి సమ్మక్కకు హేమలత పలుమార్లు ఇంటి వద్దకు వచ్చి తన బాధను చెప్పుకుంటూ ఏడ్చేదంటూ తెలిపారు. భర్త నాగయ్య, వారి కుటుంబ సభ్యుల వేధింపులు తట్టుకోలేక గురువారం రాత్రి తన ఇంట్లో ఊ రి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. తన కూతురు హేమలత మృతికి కారణమైన భర్త నాగయ్య, అత్తమ్మ పోచమ్మ, ఆడబిడ్డలు స్వరూప, కొమరమ్మ ల పై మృతురాలి తల్లి సమ్మక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. మృతురాలికి ఏడాదిన్నర బాబు ఉన్నాడు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుని మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:

నగరంలోని బస్టాండ్ ఔట్ గెట్ వద్ద శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వన్ టౌన్ పోలీసులు కథనం మేరకు రామడుగు మండలం మన్నారం గ్రామానికి చెందిన దావు రాజయ్య 65 గత కొంతకాలంగా కరీంనగర్ బస్టాండ్ లో ఉంటూ కూలి పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. శుక్రవారం ఉదయం బస్టాండ్ నుండి కూలీల అడ్డమీదికి వెళ్తుండగా జగిత్యాలకు చెందిన ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయి అక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

## హత్యాయత్నం కేసులో నిందితులకు 5 సంవత్సరాల జైలు

### - వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్

వేములవాడ, ప్రభాతవార్త.

హత్యాయత్నం కేసులో నిందితులకు 5 సంవత్సరాల జైలు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ శుక్రవారం తీర్పునిచ్చారని వేములవాడ సిఐ వీర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బోయినపల్లికి చెందిన అలువాల లచ్చవ్వ వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిబ్రవరి 17, 2023న ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం తన కొడుకు శ్రీనివాస్‌కు 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని పేర్కొన్నారు. ఇద్దరు పిల్లల సంతానం కలిగి ఉన్నాడని, తన కోడలు కొద్ది రోజుల క్రితం పురుగుల మందు తాగి చనిపోయిందని, ఆమె మరణానికి భర్త, కుటుంబ సభ్యులే కారణమని భావించిన ఆమె తండ్రి భూపతి మల్లయ్య అన్న విజయ్ శ్రీనివాస్, అతన్ని స్నేహితుడు మోహన్‌లు చింతల్‌ఠానా గ్రామ శివారులోని తన ఫ్లాట్ వద్దకు వచ్చే సరికి కర్ర, ఇనుప రాడ్‌తో శ్రీనివాస్‌ను కొట్టి తీవ్రంగా గాయపరిచారని, దీంతో గాయపడ్డ శ్రీనివాస్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అప్పటి ఎస్ఐ ఎండి.రఫీక్ ఖాన్ కేసు నమోదు చేయగా, సిఐ ఓ.వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జి షీటు దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్ఐ రవీంద్ర నాయకుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్‌లో కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా, ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి వాధించగా, కేసు పూర్వ పరాలను పరిశీలించిన జడ్జి నిందితులకు 5 సంవత్సరాల జైలు, వెయ్యి రూపాయల జరిమానా విధించారని సిఐ వివరించారు.

## అవర్లీ బేస్డ్ పిజిటి ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్‌లో అవర్లీ బేస్డ్ పిజిటి ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు ఖాళీగా ఉందని, ఈ నెల 4లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కె.సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పిజిలో ఎంఎ ఇన్ ఇంగ్లీష్ తప్పనిసరని, బిఇడి అర్హత కలిగి ఉండాలని, అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు వారి బయోడేటా సమర్పించాలని, డెమో తరగతి ఇవ్వాలని తెలిపారు. ఇతర వివరాల కోసం, డెమో తరగతి షెడ్యూల్ కోసం మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని తెలిపారు.



# నేరాలు-దారుణాలు

## ఎన్టిపిసి ప్లాంట్‌లో కార్మికుడిమృతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం ఎన్టిపిసి ప్లాంట్ లో గుండెపోటుతో శ్రీకాంత్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు శుక్రవారం మృతి చెందాడు. డ్యూటీలో ఉన్న సమయంలో అస్వస్థతకు గురై కింద పడిపోయిన శ్రీకాంత్ ను తోటి కార్మికులు ఎన్టిపిసి ఆసుపత్రికి తరలించారు. అయితే అతను అప్పటికే చనిపోయినట్లు ఆస్పత్రి వైద్యులు ధ్రువీకరించారు. గుండెపోటుతో చనిపోయి ఉంటాడని డాక్టర్లు తెలిపారు. అయితే మృతుడి కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ఇయ్యాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ విషయంలో కార్మిక నాయకులు, కాంట్రాక్టర్ల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఎన్టిపిసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాముకాటుతో మత్స్యకారుడు మృతి

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట గ్రామానికి చెందిన మత్స్యకారుడు తాళ్లపల్లి శేఖర్(45) మంథని రావులచెరువు వెంపటి మాత్తటి వద్దకు చేపలకు వేటకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు పాము కాటు వేయగా దాన్ని గమనించక శేఖర్ ఇంటికి వెళ్ళాడు. అకస్మారకస్థితిలోకి వెళ్లగా ఇంట్లో వాళ్ళు గమనించి హాస్పటల్ కు తరలించేందుకు సిద్ధం అవ్వగా అప్పటికే చనిపోయాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మత్స్యకారుడు తాళ్లపల్లి శేఖర్ మృతి పట్ల సంతాపం ప్రకటించి ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో చనిపోయిన కుటుంబానికి సంఘ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం శేఖర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని అభ్యర్థించారు.

## బొల్లు మనోజ్‌పై పీడీ యాక్ట్ నమోదు

### -చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి,ఆగస్టు01: ప్రభాతవార్త:



హత్యలకు పాల్పడుతూ,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న చందుర్తి మండల కేంద్రానికి చెందిన బొల్లు మనోజ్ పై పీడీ యాక్ట్ అమలు చేసి నిర్బంధ ఉత్తర్వులను అందజేసి నిందితుడిని చర్లపల్లి జైలుకు తరలించినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ బి.మహేష్ గీతే ఆదేశానుసారం నేర నియంత్రణలో భాగంగా మండలంలో తరచు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన బొల్లు మనోజ్ పలు హత్య కేసులు, దొంగతనాలు, బెదిరింపులకు పాల్పడుతూ పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా ఉన్నాడని. పలు సందర్భాల్లో అరెస్టు చేసి జైలుకి తరలించి, రౌడీ షీట్ నమోదు చేసిన తిరిగి నేరాలకు పాల్పడడంతో పాటు ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో పిడి యాక్ట్ నమోదు చేశామన్నారు. నిందితుడు మనోజ్ ను హైదరాబాద్ లోని చంచల్ గూడ జైలుకు తరలించినట్లు వివరించారు. ఎవరైనా నేరచరిత్రకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## క్వారీలో చందుర్తి యువకుడి మృతి

చందుర్తి, ఆగస్టు01,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోనీ ఓ గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన దీకొండ రాజు అనే యువకుడు ఉపాధి కోసం సైదాపూర్ మండలంలోని ఓ క్వారిలో పనిచేస్తున్నాడు. క్వారీ పనుల్లో ఓ బండరాయి రాజు తలపై పడడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య సంతోషి, ఒక పాప ఉన్నారు. రాజు మృతితో చందుర్తిలో విషాదం నింపింది.

## మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో ఆత్మహత్య

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన ఒక వ్యక్తి మద్యపానానికి బానిసై జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది పోలీసులు అందించిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీలో ఉంటున్న దండే పరంధాములు టైలరింగ్ చేసుకుంటూ జీవితం కొనసాగించేవాడు గత కొద్ది కాలంగా ఆయన మద్యానికి బానిస అయ్యాడు ఈ నేపథ్యంలో గత నెల 31న తను టైలరింగ్ చేసే షాపులోనే ఇంటి పైకప్పు ఉన్న పైపుకు నైలాన్ తాడుతోని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## అన్ని గ్రామాల్లో ని ప్రజలు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఎల్డివో యశ్వంత్ సాయి, ఎంపీడీఓ పద్మావతి లు అన్నారు. డిప్యూటీ రిజినల్ హెడ్ శ్రీలత, ఆర్వో వైభవ్ సింగ్ సిసోడియా, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఖాతాలు లేని వారికి జన్ ధన్ ఖాతాలు తెరిపించడం, ఖాతాలున్నా వినియోగంలో లేకపోతే ఈ కేవైసీ చేయించడం, పీఎంఎస్బివై, పీఎంజేజేబివై, రూపే కార్డు ఆక్టివేషన్, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, లాంటి బ్యాంకు పథకాలు ప్రజలు చేరవేయడమన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై ఫిర్యాదు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఆర్డివో అంకుష్ , బ్యాంకు సిబ్బంది జావీద్, పంచాయతీ కార్యదర్శి ఇషాక్, యూనియన్ బ్యాంకు బీసీలు లత, లావణ్య, మయూరి, మోనిక, ఎఫ్ఎల్సి మధుసూదన్, మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నవీన్, మహేష్, వివోఏ లు సత్యం, మమత, రచన, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే సంజయ్ రైతు వేదిక బహిరంగ చర్చకు సిద్ధమా

కోరుట్ల, ప్రభాతవార్త :



యూరియా పంపిణీ పై అసత్యపు ఆరోపణలు ఆరోపణలు చేస్తూ అబద్ధ ప్రచారాలతో కోరుట్ల నియోజకవర్గ రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తున్న కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తేదీ శనివారం కోరుట్ల మండలంలోని అయిలాపూర్ రైతు వేదికలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ చర్చకు సిద్ధం కావాలని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పత్రిక ముఖంగా సవాల్ విసిరారు. శనివారం అయిలాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహించబోయే బహిరంగ చర్చకు రావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్లు డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం అయిలాపూర్ రైతు వేదికలో జరిగే చర్చకు రావాలని కోరారు లేదంటే మరో తేదీ టైం మీరే ఫిక్స్ చేయండి నియోజకవర్గంలో ఎక్కడైనా బహిరంగ చర్చకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు వెంకటేష్ గౌడ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వల్లే నర్సయ్య, వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఏతిరాజం నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, శ్రీరాముల అమరేందర్, ఏఆర్ అక్బర్, ముంజ రాజా గౌడ్,చిట్యాల లక్ష్మనారాయణ, ఎండి వాసిద్ ఎం ముజీబిద్ ఎం ఆయూబ్, వెంకటేష్, మేదరి లక్ష్మణ్, రాకేష్ రెడ్డి, కటుకం దివాకర్, నేమోరి భూమయ్య, ఎండి రసూల్, ఎండి నజ్జు, గుగ్గిల సురేష్, తోట మహేష్, ముంబై రమేష్, రాకేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లపై జరిగే సమావేశానికి వెళ్లిన బిసి, బిఆర్ఎస్ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త :



స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో 42!! బీసీ రిజర్వేషన్ లపై జరిగే సమావేశానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బిసి, బిఆరెస్ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ బీసీ, బీఆర్ఎస్ నాయకులంతా పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారిశెట్టి రాజేష్, శ్రీనివాస్, మురళి, రాజ్ కుమార్ లతోపాటు పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న శ్రావణమాస వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి, శ్రీపెరంబదూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ మహిళల సౌభాగ్య వృద్ధికై శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పసుపు కొమ్ములతో అర్చనా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలు నిండు నూరేళ్లు సౌభాగ్యంతో ఉండాలని సంకల్పంతోనే ఇట్టి పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, పురుషోత్తం, కోటగిరి మహేష్, ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, భూమయ్య, చందు, శ్రీనివాస్, శేఖర్, మనోహర్,సతీష్, అర్చకులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ

భీమారం, ప్రభాతవార్త :



వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ యాదవ్ మండలం లోని పోరుమల్ల చెందిన బేతి మల్లయ్య కు రూ.60 వేలు, లక్కం కొమురెల్లి రూ. 60 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పుప్పాల శ్రీధర్, గ్రామశాఖ అధ్యక్షులు అనిరెడ్డి తిరుపతి రెడ్డి, పెద్దిరెడ్డి ప్రణయ్, సంబేటి సూర్యం, మిట్టపల్లి భూమారెడ్డి, ఏలేటి నారాయణ, కటుకం వాసు, సిద్ధయ్య, మల్లేష్ , అంజిరెడ్డి, మల్లయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పథకంలో కాంట్రాక్టర్ల దోపిడీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇల్లు పథకం కింద కాంట్రాక్టర్లు ముడి సరుకుల ధరలు స్వచ్ఛందంగా పెంచి పేద ప్రజలను అప్పుల భారం వైపు నెట్టుతున్నారని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మహమ్మద్ ముజాహిద్ ఆర్డిఓ ఎల్. జీవాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇసుక, గుండు ధరలు నియంత్రణ లేకుండా అధికంగా వసూలు కావడం వల్ల బేసిమెంట్ స్థాయికే రూ.3 లక్షలు వ్యయం అవుతోందని తెలిపారు. పథకం ద్వారా కలలు నెరవేర్చుకోవాల్సిన పేదలు, భారీ అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ బారి, ఎంపీజే ఉపాధ్యక్షులు మొహమ్మద్ నజీబుద్దీన్, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ కోరుట్ల ప్రెసిడెంట్ మొహమ్మద్ ఆరిఫ్ లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి. ఎలక్ట్రీషన్ సంఘం డిమాండ్.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త.



వెంకటాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో వాజేడు, వెంకటాపురం మండలాల ప్రైవేటు ఎలక్ట్రిషియన్లు, టెక్నీషియన్లు శుక్రవారం సంయుక్త సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ అమలులో ఉన్న సంక్షేమ పథకాల మద్దతుతో, వీరికి ఇందిరమ్మ ఇళ్లు సహ ఇతర పథకాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. సీనియర్ ఎలక్ట్రిషియన్ కొండపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యల పై చర్చ జరిగింది.అనంతరం సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.చంద్రగిర్ధిసాగర్, శెట్టిపల్లి.రమేష్, శుద్ధపల్లి.గంగాధర్, మద్రి.సునీల్లను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ ఎలక్ట్రిషియన్లు సున్నం .రమేష్,శెట్టిపల్లి.వెంకటేష్,సాధనపల్లి.మోహన్ రావు, తోట.సతీష్, కొండ.రాంబాబు, పానెం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థి ఎంపిక

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని గోవిందారం ఉన్నత పాఠశాల కి చెందిన బత్తుల రుచిత మెటపెల్లి లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి తెలియచేసారు. రాష్ట్ర స్థాయి కి ఎంపికైన రుచిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆస్పాక్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ పుల్లూరి ఉమరాణి, గ్రామ పెద్దలు అభినందించారు. ఆగస్టు 3,4 న హన్మకొండ జే ఎన్. స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీయు డబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వృత్తి పరంగా ఎన్నో ఒత్తిడిలకు లోనవుతూ అనారోగ్యానికి గురవుతున్న జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. జిల్లా కార్యవర్గంలో ప్రాతినిధ్యం లేని మండలాల నుండి స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యుల సూచనతో జిల్లా కమిటీ లోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులను సవరించి అర్హులైన కొత్త సభ్యులకు సభ్యత్వం ఇస్తూ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. మండల ప్రెస్ క్లబ్బులను బలోపేతం చేయడంతో పాటు గడువు ముగిసిన మండల ప్రెస్ క్లబ్ ల ఎన్నికలు నిర్వహించేందుకు కన్వీనర్లను నియమించి రెండు నెలలలోగా ఎన్నికలు జరిపేందుకు తీర్మానించారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా జిల్లాలోని సీనియర్ జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లా యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, లక్ష్మణ్ యాదవ్, టీవీ సూర్యం, ఆదిల్, జిల్లా బాధ్యులు సిరిసిల్ల వేణు గోపాల్, హరికృష్ణ, హైదర్, అల్లే రాము, చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సురక్ష భీమా పథకాలు వినియోగించుకోవాలి

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ అధికారిని శ్రీలత

కొడిమ్యాల, ప్రభాతవార్త:







కేంద్ర ప్రభుత్వ జన సురక్ష బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని భీమా కలిగి ఉండాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ అధికారిని శ్రీలత అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంక్ ఆవరణలో భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో నేటి నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేసే కేంద్ర ప్రభుత్వ జన సురక్ష బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన నమోదు కార్యక్రమాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొడిమ్యాల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రీజనల్ హెడ్ శ్రీలత మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయసు కలవారు పోస్ట్ ఆఫీస్ లేదా ఏ ఇతర బ్యాంకులోనైనా ఖాతా కలిగిన వారు ఈ పథకాలకు అర్హులని ప్రతి ఒక్కరూ జన సురక్ష బీమా పథకాలను వినియోగించుకుని బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే లేదా సహజంగా మరణించిన నామినీగా ఉన్న వారి కుటుంబ సభ్యులకి కేంద్ర ప్రభుత్వం ద్వారా నమోదు చేసుకున్న బ్యాంకు ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, ఏదైనా అవయవం కోల్పోయిన సందర్భం నెలకొంటే ఒక లక్ష రూపాయలు సంబంధిత కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అన్నారు. అదేవిధంగా ఖాతాదారులు ఈ కేవైసీ, రీకేవైసీలను సంబంధిత బ్రాంచ్ లో మాత్రమే చేసుకోవాలని సామాజిక మాధ్యమాలలో వచ్చే లింకులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్బిఐ ఎల్డిఓ యశ్వంత్ సాయి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్ఎబిడి హెడ్ వైభవ్ సిసోడియ, యూబీఐ మేనేజర్ సంజీవ్ కుమార్, టిజిబి మేనేజర్ సురేష్, ఎఫ్ ఎల్ సి మధుసూదన్, ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, సెర్ప్ సిసిలు వీరకుమార్, మంగ, స్వరూప, గోల్డ్ అప్రైజర్ స్వామి, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కళ్యాణ లక్ష్మి ్మ, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం రోజున స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో చెక్కుల పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి ్మ షాది ముబారక్ 57 మంది లబ్ధిదారులకు 57 లక్షల 6612 రూపాయల విలువగల 57 చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలోనే రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. అంతేకాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసానిధులు రైతులకు పెట్టుబడి సహాయం కింద అందించామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు అందిస్తున్నారని, ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని ఎమ్మెల్యే అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత పది ఏళ్లలో పూర్తిగా నాశనం చేసిందని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రాష్ట్రం ఆర్థిక పురోగతి సాధిస్తుందని రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో వస్తున్న ఆదరణ ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని రాబోవు రోజుల్లో ప్రజలే ప్రతిపక్షాలకు బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, నాయకులు స్వామి, ప్రసాద్, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి ్మ సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం శ్రావణ మాసం, శుక్ల పక్షం, రెండవ శుక్రవారం అష్టమి పర్వ దినం పురస్కరించుకొని, అమ్మవారికి 50 మంది మాతలు కుంకుమార్చన, పంచామృతాలతో అభిషేకం, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, శ్రీనిజ, లత, సుజాత, రజిత, ప్రసన్న, దివ్య తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సన్మానాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జిల్లాలో జులై నెలలో ఉ ద్యోగ విరమణ చెందిన పలు వురు ఉద్యో గులను తెలం గాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానాలు నిర్వహిం చారు. ఆ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకి తమ అసోసియేషన్ లో సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు సత్వరంగా పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేట్ అధ్యక్షుడు పి.సి .హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంలో మహిళల భాగస్వామ్యం

### -మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మొక్కల పెంపకంలో మహిళల భాగస్వామ్యం అవసరమని,ఉమెన్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం ద్వారా మహిళలు పాల్గొనడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా,ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా మహిళలచే మొక్కలు నాటించి వాటిని సంరక్షి ంపజేయాలని సూచించారు.మినీ ప్రకృతి వనంలో పూల మొక్కలు,వివిధ రకాల మొక్కలను కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నాటడం జరిగిందిని తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..చెన్నకేశవ స్వామి కోనేరు వద్ద పశువుల హాస్పిటల్ ముందర పూల మొక్కలు నాటడం



జరిగిందని,మొక్కలు కావలసినవారు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పూల, పండ్ల మొక్కలు తీసుకువెళ్లాలని మున్సిపల్ కార్యాలయంలో అందు బాటులో ఉన్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఆర్ఐ అక్షయ్ కుమార్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,టి ఎం సి శివ,ముజీబ్,ఎండి నిజాం,అశోక్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# సినారె పురస్కారానికి ప్రమోద్ కుమార్ ఎంపిక

మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:



మెట్టుపల్లి ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యను అభ్యసించి ఇక్కడి జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులుగా సాహితీ వేత్తలుగా అనుబంధాన్ని పెంచుకొని ఇక్కడి సాహితీవేత్తల నాలుకలపై ఎప్పుడు అరే పోన్రా వెళ్ళిపోండి మెదిలే డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్ ప్రస్తుతం జగిత్యాల లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ తెలుగు సాహిత్యంలో రచనలు చేస్తూ కన్నడ అనువాద కథలు, చతుర, విపుల, ఆంధ్రజ్యోతి ,స్రవంతి మొదలైన పత్రికలలో ప్రచురితమయ్యాయి... ఆయన సాహితీ సేవకుగాను ఆగస్టు మూడవ తేదీన హైదరాబాద్ లోని మహాకవి సినారే సాహిత్య అవార్డును సినారే కళాపీఠం వారు ప్రకటించడం పట్ల మెట్టుపల్లి జాతీయ సాహిత్య పరిషత్ సభ్యులు అభినందనలు తెలియజేశారు .ఇందులో భాగంగా అధ్యక్షులు నంబి రాజేందర్ శర్మ మాట్లాడుతూ సోదరుడు ప్రమోద్ కుమార్ ఇంతింతై వటుడింతై అన్నట్లు చిన్నతనం నుండి సాహిత్యం పట్ల మక్కువను పెంచుకొని తెలుగు సాహిత్యంలో పి.హెచ్డీ చేసి డాక్టరేటరు పొంది అనన్య కీర్తిని సంపాదించారని ఎంత ఎదిగినా ఒదిగి ఉండే లక్షణం వారిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్ .కోశాధికారి గుంటుక అశోక్. గౌరవ అధ్యక్షులు మట్టెల గంగాధర్. ఉపాధ్యక్షులు గుర్రాల మాధవ్ .శివానంద్ .సభ్యులు నవీన్ కుమార్ .మనోజ్ కుమార్. సోప్పరి శ్రీనివాస్. శాస్త్రి. పసునూరి శ్రీనివాస్. నరసింహ చారి. బాస మంజుల .భూలక్ష్మి ృ ..భాగ్యలక్ష్మి ృ. మొదలైన సాహితీవేత్తలు ప్రమోద్ కుమార్ ను అభినందించారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో భాజపా పార్టీ విజయకేతనం ఎగురవేస్తుంది

### ◆ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :

రాబోయే స్థానిక సర్పంచ్,ఎంపీటీసి ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయకేతనం ఎగరవేస్తుంది అని రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ రఘు అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు బుద్ధి చెబుతారని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ చిట్నేని రఘు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పడకేసిందని, వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో దోమల బెడదతో పాటు ఇతర సమస్యలతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో సర్పంచ్,ఎంపీటీసి ఎన్నికలు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉండడంతో పోటీ చేసిన ప్రతి చోట గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అధికార పార్టీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని అందుకు ఉదాహరణ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. దీంతో పాటు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో




ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు కాంగ్రెస్ బిజెపి మధ్యనే పోటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలు గమనిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ఎంతో ముందు చూపుతో బిజెపి పార్టీలోకి చెరుతున్నారని అన్నారు. భాజపా పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని, నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో పసుపు బోర్డు రావడం రైతుల్లో ఆనందం వెల్లులిసిందని రానున్న రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా అటు ప్రజలకు రైతులకు అందిస్తామని ఆయన అన్నారు. అత్యధిక మెజార్టీలతో అత్యధిక స్థానాలు భాజపా స్వాధీనం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి నాయకులు కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్లరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో యూరియా కొరత లేదు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తుందని,బిఆర్ఎస్ ప్రభుత్వం కన్నా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేయడం జరిగిందని మెటుపల్లి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో సహకార చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ఆయన మాట్లా డుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2013లో 121 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని,కాంగ్రెస్ ప్రభుత్వం 2024 సంవత్సరంలో 524 మెట్రిక్ టన్నుల యూరియా,2025లో 1224 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సహకార సంఘ పరిధిలోని గ్రామాలకు అత్యధిక యూరియా వచ్చిందని,ఈవిషయం గౌరవ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గ్రహిం చాలని,బట్ట కాల్చి మీద వేసినట్టు మాట్లాడవద్దని తెలిపారు. ప్రభుత్వంపై యూరియా ఆరోపణలు చేయడం,ఎమ్మెల్యే అవగాహన లేకుండా మాట్లాడడం పద్ధతి కాదని,యూరియా సరఫరా గురించి చర్చ కోసం కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సవాల్ విసిరారు అని,సవాలు స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యధిక యూరియా రైతులకు అందుతుందని,ఇది రైతులు గ్రహిస్తున్నారని అసత్య ఆరోపాలు మానుకోవా లని అన్నారు.ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి,కొమ్ముల సంతోష్ రెడ్డి,గాజా రాజారెడ్డి,ఇబ్రహీంపట్నం ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి,బండి ప్రశాంత్,రవీందర్ రెడ్డి,నాయిని సురేష్ గౌడ్,బత్తుల భరత్, మహేందర్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## ప్రభుత్వ టీచర్లకు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్

### ◆యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉపాధ్యాయులు

మెట్‌పల్లి టౌన్ ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్యాసంస్థల్లోని టీచర్లకు ఫేషియల్ రికగ్నేషన్ సిస్టం ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేయాలని విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం ప్రకారం శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్కూళ్లలో ఉపాధ్యాయులు తమ చరవాణిలో ఫోటో అప్లోడ్ చేసుకుని ప్రధానోపాధ్యాయులు లాగిన్‌లో వివరాలు నమోదు చేసుకున్నారు. తరువాత ఉపాధ్యాయులు తమ ఫోటో ఆధారంగా ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు చేసుకున్నారు మొదటిరోజు కావడంతో నెట్ ప్రాబ్లం వల్ల కొంత ఆలస్యంగా నైనా తమ హాజరును నమోదు చేసుకున్నారు కానీ నెట్ లేని ప్రాంతంలో ఉపాధ్యాయులు సమస్యలను ఎదుర్కొన్నారు మెట్టుపల్లి చావిడి వద్ద గల నూతన ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తమ చరవాణిలో హాజరు నమోదు చేసుకున్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా కెనాల్ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, గురిజెల రాజారెడ్డిలు ఎస్సారెస్పీ అధికారులను విజ్ఞప్తి చేశారు. మెట్ పల్లిలో శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఎస్సారెస్పీ కెనాల్ కింద ఆయకట్టు రైతులు వానాకాలం వరి పంట సాగు నిమిత్తం వరి నార్లు పోసి 20 రోజుల నుండి దాదాపుగా 35 రోజులు కాల వ్యవధి కావస్తున్నప్పటికీ కెనాల్ నీటిని విడుదల చేయకపోవడంతో వరి నాట్లు వేయలేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ వరి నార్లు ముదిరిపోతాయనే కారణంతో మానసిక ఆవేదనకు గురవుతున్నారనీ పేర్కొన్నారు. వరి నాట్లను సకాలంలో వేయకపోతే వరి పంట దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉందని తెలిపారు. వానకాలం సీజన్ వ్యవసాయ సాగు పంటలకు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొలాల్లో వరి నాట్లు వేసుకునేందుకు ఎస్సారెస్పీ కెనాల్ నీటిని సకాలంలో విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సా రెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, గురిజెల రాజారెడ్డిలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి,ఇట్టెడి శంకర్ రెడ్డి,వొడ్డెం వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## మిడ్ డే మిల్స్ కార్మికుల సమ్మె నోటీస్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గంభీరావుపేట మండల మిడ్ డే మీల్స్ కార్మికులు శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. మండల వనరుల కేంద్రంలోని కంప్యూటర్ ఆపరేటర్ రాజుకు కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులైన కోడిగుడ్లపై 10 నెలల బిల్లులు రావాల్సిందని, పిల్లలకు మెస్ చార్జీలు రావడం లేదని, ఒక గుడ్డుకు ప్రభుత్వం ఆరు రూపాయల చెల్లిస్తే మార్కెట్లో ఏడు రూపాయలకు కొనుగోలు చేయవలసి వస్తుందని సమ్మె నోటీసులో వివరించారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి అంటిన పిల్లలకు మెస్ ఛార్జీలు పెంచకుండా రెండు కూరలు వండాలని అధికారుల ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. సరిపడా డబ్బులు రానిది రెండు కూరలు ఎలా వండేదని ఒకటే కూరకు డబ్బులు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వము పిల్లలకు మెస్ చార్జీలు ఛార్జీలు పెంచకుండా ప్రభుత్వము కాలయాపన జరుపుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని, నిత్యవసర సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని మిడ్ డే మిల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల విమర్శించారు. నిత్యవసర సరకుల ధరలు ఆకాశాన్ని అంటిన ప్రభుత్వాలు గత 24



సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచలేదన్నారు. ఈ నెల 6, 7 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు బంద్ చేసి సమ్మెకు వెళుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 54,200 మంది మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని జీతాలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తలపెట్టిన సమ్మెలో మండలానికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమ్మె నోటీసు అందజేసిన కార్మికులు రాజమణి, మహేశ్వరి, రేఖ, జ్యోతి, సునీత, లక్ష్మి, గోదారి నరసవ్వ, శ్రీలత, లావణ్య, ఉమాదేవిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల భవిత కార్డుల పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండల పరిధిలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విద్యార్థులకు శుక్రవారం బాల భవిత కార్డులు అందజేశారు. వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాల భవిత కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల, మండల కేంద్రంలోని కేజీబీవీ, నర్మాల గురుకుల సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ ఓ రమేష్, వైద్య సిబ్బంది ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందము ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్ర్రాలకు నూతన భవనాలు ఏర్పాటు

*తంగళ్ళపల్లి,ప్రభాత వార్త.*

.ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. డీఎంఎఫ్టీ నిధులతో తంగళ్ళపల్లి స్వామి వివేకానంద కాలనీ, పాత వాడ లలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాల భవనాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.!! సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49, ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం 9 కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి అంగన్వాడీ కేంద్రాన్ని కిషన్ దాస్ పేటలో ప్రారంభించామని



వివరించారు. భవనం త్వరగా పూర్తి చేసేలా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ...పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. అనంతరం అంగన్వాడి పిల్లల చేత గేయాలను పాడించి వారితో ముచ్చటించారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, ఈ.ఈ పి.ఆర్ సుదర్శన్ రెడ్డి, తాసిల్దార్లు ఎంపీడీవోలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలు చేపట్టాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల పదోన్నతులతో పాటు బదిలీలు కూడా చేపట్టాలని డిటిఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు రాజేశ్వర్ రావు,శ్రీహరి పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమములో శుక్రవారం వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని సర్దుబాటు లోపాలను సరిదిద్దాలని కోరారు.అంతే కాకుండా పదోన్నతులతో పాటు బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, పి ఆర్ సి,పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుద్దాల రమేష్,రాష్ట్ర కౌన్సిలర్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు అశోక్ రెడ్డి, కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షులు హరిప్రసాద్,వీరారెడ్డి, స్వామిరెడ్డి,మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదవాలి

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల,నేరళ్ల గ్రామలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సైకిళ్లు ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మోదీ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ జన్మదినం సందర్భంగా పదో తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్ల పంపిణీ చేస్తున్నమన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.విద్యార్థులు చదువు తోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ోపాధ్యాయురాలు అనురాధ,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అశోక్,బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కాసుగంటి రాజు రావు,మండల ప్రధాన కార్యదర్శులు ఇటికల రాజు,కోసిని వినయ్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూకంటి అఖిల్, పాఠశాల కమిటీ చైర్మన్ బండి లక్ష్మి,బిజెపి నాయకులు తుపాకుల సత్తయ్య,నాగుల శ్రీనివాస్,నాయకులు,కార్యకర్తలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అ ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించింది



*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

అప్రజాస్వామిక పరిపాలన కొనసాగించింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు రాజకీయంగా ఆర్థిక సాధికారత దిశగా ఎదిగేలా చర్యలు తీసుకుంటుంది అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గత 9 సంవత్సర కాలంలో రాజకీయ పునరుద్ధరణ పేరిట పార్టీలను పార్టీలని అసెంబ్లీ సాక్షి గా చట్టాలను తుంగలో తొక్కి పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. ఆనాడు స్పీకర్ కు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతుంది స్పీకర్ కు ఎలాంటి అధికారం లేదని నేడు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమ దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవిస్తుంది అన్నారు. బిఆర్ఎస్ నాయకులు తల తోక లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య , ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల సభ్యులకు ఆదర్శంగా నిలువాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దూర్ లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య (మెప్మా) ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, పురుగు మందుల, విత్తనాల దుకాణాన్ని కే కే మహేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని, ఇటీవల పెట్రోల్ బంక్ ప్రారంభించామని తెలిపారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూపా , జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మహిళా సంఘాల సభ్యులు మహిళలు స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ప్రతి విద్యార్థి తమ వ్యక్తి గత పరిశుభ్రత ను పాటిస్తే వ్యాధులు ధరి చేరవని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జీవనజ్యోతి సూచించారు.ా మండలంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల,కస్తూర్బా గాంధీ మరియు రహీంఖాన్ పేటలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు.జిల్లా వైద్యాధికారి రజిత పర్యవేక్షణ లో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న విద్యార్థుల కు మందులు పంపిణి చేశామన్నారు. వారి వ్యక్తి గత పరిశుభ్రత,వర్షా కాలంలో ప్రభలే సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలకు అవగాహన కల్పించారు ఆయా రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది,మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రేమ్, ఎం ఎల్ హెచ్ పి లు సంధ్య, ప్రత్యూష, నవనీత మరియు తారా భాయ్,జవహర్,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలిగా మారిన తాజా మాజీ

గోదావరిఖని,(ప్రభాతవార్త):

ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే చెత్త సమస్యను పరిష్కరించడంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విఫలం కావడంతో తన డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు పరిశుద్ధ కార్మికురాలిగా మారి ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు. 25వ డివిజన్ లో చెత్త సేకరణకు సంబంధించిన వాహనాలు రాకపోవడంతో ప్రజలు పలుమార్లు నగునూరి సుమలత రాజు దృష్టికి తీసుకు రాగా ఆమె అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా కనీస స్పందన లేకపోవడంతో ఇక చేసేది ఏమీ లేక ఆమె స్వయంగా తన స్కూటీకి రెండు డబ్బాలను అమర్చుకొని చెత్త సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులు 25వ డివిజన్ లో చెత్త సేకరణకు రాకపోవడంతో తానే



పరిశుద్ధ కార్మికురాలిగా మారాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు. రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, ఇప్పటికే జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో అధికారులు పూర్తిగా కమిషన్లకు అలవాటు పడి ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం గా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి వీధులన్నీ చిత్తడిగా మారి, పాములు, విషపూరిత పురుగులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందో ళనలకు గురవుతున్నారని అన్నారు. 25వ డివిజన్ లోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధోగతికి గురైందని, ఫాగింగ్ చేపట్టకపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు, వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో అధికార పార్టీకి చెందిన నేతల డివిజన్లకు మాత్రమే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం పనిచేయడం ఇకనైనా మానాలని హితువు పలికారు. 25వ డివిజన్ అభివృద్ధి, పారిశుద్ధ్యం విషయంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సుమలత హెచ్చరించారు. తాజా మాజీ కార్పొరేటర్ సుమలత రాజు చేపట్టిన ఈ వినూత్న నిరసన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నిన్న మొన్నటి వరకు కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన సుమలత ఇంటింటికి వచ్చి చెత్త సేకరణ చేస్తుండడంతో ప్రజలు ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది.

# బిజెపిలో చేరనున్న నల్ల మనోహర్ రెడ్డి

5న రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో చేరేందుకు ముహూర్తం

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



జూలపల్లి మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నేత నల్ల మనోహర్ రెడ్డి బిజెపిలో చేరనున్నారు.ఈ నెల 5న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న కార్యకర్తల సమ్మేళనంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు సమక్షంలో కండువా కప్పుకోనున్నారు. నల్ల మనోహర్ రెడ్డి గత 20ఏళ్లగా రాజకీయాల్లో ఉన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.. గ్రామాల్లో యువకుల్లో మంచి ఫాలోయింగ్ ఉండడంతో బీజేపీకి పెద్దపల్లి నియోజకవర్గంలో మంచి ఊపు వచ్చే అవకాశాలున్నాయి. నల్లా మనోహర్ రెడ్డి బిజెపిలో చేరికతో నూతనోత్సాహంతో పాటుగా రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపికి అదనపు బలం చేకూరుతుందని పలువురు భావిస్తున్నారు.

# మత్తుకు అలవాటు పడితే భవిష్యత్ చిత్తు

బసంతనగర్ ఎస్ఐ స్వామి


పెద్దపల్లి, (ప్రభాతవార్త):



మత్తుకు అలవాటు పడితే భవిష్యత్ చిత్తవుతుందని బసంతనగర్ ఎస్ఐ స్వామి అన్నారు. పాలకుర్తి మండలంలోని పాలకుర్తి, తక్కళ్లపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు గంజాయి, షీ టీం, ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సరదాగా మొదట్లో బానిసలయ్యే పరిస్థితికి తీసుకు వస్తుందని అన్నారు. మత్తుకు ఒక్కసారి అలవాటు పడ్డారంటే ఇక భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, వినియోగాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలని అన్నారు. మహిళల భద్రతకు షీ టీం భరోసా కల్పిస్తుందని, ఎవరైనా మహిళలను వేధింపులకు గురి చేస్తే షీ టీంకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలపై విద్యార్థి దశ నుంచే అవకాశ కలిగి ఉండాలని, తోటి వారికి ట్రాఫిక్ నియమ, నిబంధనలను తెలియజేస్తూ రోడ్డు ప్రమాదాల రహితసమాజంలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి జడ్పిహెచ్ఎస్ ఇన్‌ఛార్జి హెచ్ఎం నర్సయ్య, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# లిటిల్ మోడల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



కమాన్‌పూర్ మండలంలోని లిటిల్ మోడల్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ శుక్రవారం వినతి అందజేశారు. పాఠశాల నిర్మాణ పనులు పూర్తి కాకుండానే విద్యా బోధన నిర్వహిస్తున్నారని, దీని వల్ల చదువుకునే విద్యార్థులకు ఈ వర్షాకాల నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా ఎడతెరగని వర్షాలు పడితే ఇప్పుడే నిర్మిస్తున్నటువంటి భవన తరగతి గదులు కూలిపోయే అవకాశం ఉందని, దాంతో విద్యార్థులు సతమాతమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని, వెంటనే పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని అన్నారు .

# ఉషోదయ పాఠశాలలో షి టీమ్ అవగాహన సదస్సు

గోదావరిఖని, (ప్రభాతవార్త):



పట్టణం లోని ఉషోదయ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్ మరియు,హెడ్ మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొప్ప భారతీయ రచయిత ప్రేం

గోదావరిఖని, (ప్రభాతవార్త):

వాస్తవిక అంశాలను సరళమైన భాషలో వ్రాసి ప్రజలను చైతన్యం చేసిన గొప్ప భారతీయ రచయిత ప్రేం చంద్ అని ప్రముఖ కవి సబ్బని లక్ష్మీ నారాయణ అన్నారు మున్షీ.ప్రేం చంద్ గారి 145 వ జయంతి సందర్భంగా స్నేహ సాహితీ గ్రంథాలయం లో జరిగిన కార్యక్రమంలో సబ్బని ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ భారతీయ సాహిత్యం లో ప్రేం చంద్ ది విశిష్టమైన పాత్ర అని ప్రజల భాషలో ప్రజల జీవితాలను వ్రాసి సాహిత్యం ప్రజల కోసమే జీవించారని కీర్తించారు ఆనాడే ఆయన వితంతువును వివాహమాడి ఆదర్శ ప్రాయుడు అయ్యారని ,భారత స్వాతంత్రం కోసం పనిచేశారని అన్నారు అత్యంత సాధారణంగా జీవిస్తూ ఆనాడు ఆంగ్లేయులు ఇచ్చే బిరుదులను తిరస్కరించిన ప్రేం చంద్ తన ఉద్యోగానికి కూడా రాజీనామా చేసిన త్యాగధనుడు ప్రేం చంద్ అని కొనియాడారుఅఖిల భారతీయ ప్రగతి శీల రచయిత ల సంఘం అరసం వ్యవస్థాపనలో కీలకభూమిక ను పోషించిన ప్రేం చంద్ ను నేటి రచయితలు ప్రజలు ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని సూచించారుకవి రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ వ్యవస్థాపకులు ఏలేశ్వరం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ కవులు రాకుమార శ్రీ దాస్యం లక్ష్మయ్య స్నేహ లత నర్సయ్య పోచయ్య పుట్ట రాజయ్య ప్రకాష్ రెడ్డి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్బని లక్ష్మీ నారాయణ ను ఘనంగా సన్మానించారు.

# నిరుపేద గర్భిణులకు పోషకాహారం

గోదావరిఖని, (ప్రభాతవార్త).



నీడ స్వచ్ఛంద సంస్థ దాత, యూనియన్ బ్యాంక్ ఉద్యోగి ఎస్.కరణ్ లావణ్య దంపతులు వారి పెళ్లి రోజు సందర్భంగా గోదావరిఖని ఇంద్ర నగర్‌కు చెందిన ఇద్దరు నిరుపేద గర్భిణులు ఊర్వశీ, సవంతలకు సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ చేతుల మీదుగా పోషకాహారం, పండ్లు అందజేశారు. ఇప్పటి వరకు దాత కరణ్, వారి ఆప్తుల సహాయంతో 11 మంది నిరుపేద గర్భిణులకు ప్రతి నెల నీడ సంస్థ ద్వారా పోషకాహారం అందించారని రమేష్ తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శారద, గుర్రం సతీష్ తదితరులున్నారు.

# త్వరగా గ్రాడ్యుటీ క్లెయిమ్స్ పూర్తి చేసుకోండి

సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్ అరవింద రావు

యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త).



సింగరేణిలో ఆర్జీ 2 ఏరియాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొంది వివిధ కారణాలతో గ్రాడ్యుటీ డబ్బులు తీసు కోకుండా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ ను త్వరగా పూర్తి చేసుకోవాలని డిజిఎం పర్సన ల్ అరవిందరావు ఒక ప్రకటనలో సూచిం చారు.ఆర్జీ 2 ఏరియాలో 130 మంది మాజీ ఉద్యోగులు క్వార్టర్ ఖాళీ చేయకుండా, 26 మంది ఎలాంటి సమాచారం లేకుండా గ్రాడ్యుటీ డబ్బులు తీసుకోకుండా ఉన్నారు. కావున వారు ఏదైనా సమస్య ఉంటే త్వరగా పరిష్కరించుకొని గ్రాడ్యుటీ డబ్బులు తీసుకోవాలని వారు తెలిపారు.

## ఇంధన పొదుపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సన్మానం

ప్రభాతవార్త ,మంథని :

డిపోలో గత నెల జూలై లో అత్యధిక ఇంధన పొదుపులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లను శుక్రవారం డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ అభినందించినారు. జి. లక్ష్మణ్ , ఎం. సత్తయ్య ఇంధనాన్ని ఆదా చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా, డిపో మేనేజర్ మాట్లాడుతూ, మిగతా ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకొని డీజిల్ ఆదా చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు .

# పారమితలో ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్‌లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచం లోనే అతి పెద్ద సేవా సంస్థ,సమాజ సేవ కొరకు "సిద్ధంగా ఉంటాము" అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్,రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసం స్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ



విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారమిత పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, కవిత, సమన్వయకర్తలు శ్రీనాథ్, మాళవిక,సరిత, లావణ్య, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలానిలు,స్కౌట్స్ అండ్ గైడ్స్ లు విద్యార్థులను అభినందించారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

### ▣టీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మునిగామణిపాల్ రెడ్డి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**
ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టిటియు రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్ రెడ్డిఅన్నారు. చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ పరిధిలో గల ఇప్పలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కక్కేర్ల వెంకటమల్లు పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదవీ విరమణ పొందుతున్న వెంకటమల్లు ఎంతో అదృష్టవంతులని 36 సంవత్సరాల వారి ఉద్యోగం జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురుకొని మంచి విద్యాబుద్ధులు అందించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా చేసిన కృషి వలన వారి శేష జీవితం బాగుండాలని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐదు డిఏలు, పి ఆర్ సి, మెడికల్ రియంబర్స్మెంట్, పెన్షనర్ల ఆర్థిక సమస్యలు, వారికి అందించేటటువంటి నగదునుసౌకర్యాలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. పదవి విరమణ పొందిన వారు ప్రభుత్వ నుంచి వచ్చే పెన్షన్ పై ఆధారపడతారని, వారు దాచుకున్న జిపిఎఫ్,గ్రాటివిటీ ఇయర్ కు సంబంధించిన పెన్షనర్లకు తొందరగా అందించాలని అన్నారు. అదేవిధంగా పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి స్నేహపూర్వక ప్రభుత్వాన్ని మా కళ్ళ ముందు ఉంచాలని, 59శాతం పి ఆర్ సి ని ప్రకటించి ఉద్యోగుల్లో



సంతోషాన్ని నింపాలని కోరారు. అలాగే కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్పటివరకు కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేతనాన్ని, వాళ్లకి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వెంకటమల్లును ఈ సందర్బంగా పలువురు ఘనంగా పూలమాలలు, శాల్వ, మెమంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సహకార సంఘం చైర్మన్ రమణారెడ్డి, మండల విద్యాధికారి పావని,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, రాజయ్య, చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియా బసిరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంప చంద్రశేఖర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం తరలిన నాయకులు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



శుక్రవారం రోజున జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరిగిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాధించుటకు చిగురుమామిడి మండలం నుండి టిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లడం జరిగింది. ఈనెల 8వ తారీఖున జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు సన్నాహక సమావేశం కరీంనగర్ లోని తెలంగాణ భవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ లు హాజరు కావడం జరిగింది. గత 75 సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయంపై అతిథులు మాట్లాడుతూ చట్టసభల్లో, ఉద్యోగాల్లో, విద్య, వైద్య రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించుటకు బీసీలంతా చైతన్యవంతమై ఐక్యంగా ముందుకు కదులుతున్నారని వ్యాఖ్యానించారు. బీసీ బిల్లును ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్, బిజెపిలు బీసీ ప్రజలతో చెలగాటమాడుతున్నారని, 9వ షెడ్యూల్లో పెట్టి తమిళనాడులో ఇస్తున్న విధంగానే తెలంగాణలో కూడా రిజర్వేషన్ వర్తింపచేయాలని ఈ సందర్భంగా వక్తలు డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని విద్య వైద్య ఉద్యోగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. ఈనెల 8వ తారీకు జరగబోయే కరీంనగర్లో బీసీ భారీ బహిరంగ సభను తెలంగాణ రాష్ట్రంలోని బీసీలంతా విచ్చేసి సభను విజయవంతం చేయాలని రెండు కోట్ల బీసీల ను ఏకతాటిపై తీసుకువచ్చి రిజర్వేషన్ సాధించేవరకు విశ్రమించ వద్దని వారంతా వ్యాఖ్యానించారు. "మేమెంతో మాకంతా" అనే నినాదంతో ముందుకు వెళ్లాలని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలని కోరారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మండలం లోని బీసీ నాయకులు రామోజు కృష్ణమాచారి, రాజేశం,తిరుపతి, సత్యనారాయణ, ఆంజనేయులు, వెంకటేష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి ఐకేపీ ఏపీఎం గా మండల రజిత

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**
చిగురుమామిడి మండల ఐకేపీ నూతన ఏపీఎం గా మండల రజిత శుక్రవారం రోజున ఉద్యోగ బాధ్యత లు స్వీకరించి విధుల్లో చేరారు. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లిలో పని చేసిన వీరు బదిలీ పై చిగురుమామిడి కి వచ్చారు. వీరు మాట్లాడుతూ మండలం లో సెర్ప్ కార్యక్రమాలు జిల్లా లో ముందు వరుస లో ఉంచుతానని తెలియజేసారు.ఇక్కడ పని చేసిన ఏపీఎం మట్టెల సంపత్ చొప్పదండి కి బదిలీ పై వెళ్లారు.



# కరీంనగర్ వార్త

## నుస్తులాపూర్‌లో శుక్రవారం సభ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామంలో శుక్రవారం సభ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి హాజరైయ్యారు. ఈ సందర్బంగా నుస్తులాపూర్ అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ తల్లులు, పిల్లలతో మాట్లాడటం జరిగింది. పిల్లలతో ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహించి మహిళల ఆరోగ్యం గురించి కలెక్టర్ పమేల సత్పతి అడిగి తెలుసుకున్నారు. పిల్లల జనరల్ నాలెడ్జితో పాటుగా శుక్రవారం సభ ఎలా నిర్వహిస్తున్నారని తల్లులను అడిగి నిర్వహణ గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, సీ డి పీ ఓ, సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## పాముల రమణను పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, పచ్చునూర్ గ్రామానికి చెందిన పాముల రమణ తండ్రి నరసయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుమారులైన ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పాముల రమణ, అశోక్, కిషన్‌ను, కుటుంబ సభ్యులను శుక్రవారం మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, తెలంగాణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర సంపత్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ముందుగా నరసయ్య చిత్రపటానికి పూలమాలవేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి క్రాంతి, స్వామి, కనుకుట్ల నరసయ్య, ఎలగందుల శంకర్ స్వామి, కనుకం తిరుపతి, బాబు, సిసి మురళి, ఎల్లయ్య, ఎలకపల్లి స్వామి, పాల్గొన్నారు.

## మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### కెజీబీవి స్పెషల్ ఆఫీసర్ కె. మధులత

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండల కేంద్రంలోని గన్నేరువరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి 26,ఏడవ 10, ఎనిమిదవ తరగతి లో 14 మిగిలిన సీట్ల భర్తీ కోసం ప్రవేశాలను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి కె.మధులత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసువాలని కోరారు.

## 130 ట్రాక్టర్ల ఇసుక సీజ్

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని 349 సర్వే నంబర్ లో అక్రమంగా నిలవ ఉన్న సుమారు 130 ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుకను తహశీల్దార్ అంబటి రజిత ఆదేశానుసారం రెవెన్యూ సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా సీజ్ చేసినట్లు రెవెన్యూ పరిశీలకుడు రవి శుక్రవారం తెలిపారు.

# పారిశుధ్యం పై ప్రజలకు మరింత అవగాహన పెంచాలి

-- మున్సిపల్ డిప్యూటి డైరెక్టర్ వి. సాయినాథ్





**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** పారిశుధ్య పనుల పై ప్రజలలో మరింత అవగాహన పెంచాలని, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు ప్రజలు అందించే విధంగా వారిలో అవగాహన పెంచాలని మున్సిపల్ డిప్యూటి డైరెక్టర్ వి. సాయినాథ్ అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న 100 రోజుల పారిశుధ్య పనులను శుక్రవారం మున్సిపల్ డిప్యూటి డైరెక్టర్ వి. సాయినాథ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట రోడ్ లో జరుగుతున్న పారిశుధ్య పనులను, మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక మొక్కను నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి జరుగుతున్న పనులను ఆయన మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ను అడిగి తెలుసుకున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటికి పారిశుధ్యం కోసం వచ్చిన నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా హుజురాబాద్ కు 1.73 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, వాటిని ఖర్చు చేస్తే మరిన్ని నిధులు మంజూరు అవుతాయని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగులతో సమావేశమై పారిశుధ్య పనుల ప్రగతిని తెలుసుకున్నారు. మున్సిపల్ పార్కు కు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు టాయిలెట్స్ నిర్మించాలని కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, పలువురు అధికారులు, ఉపాధ్యాయులు బి. తిరుమల, ఆసియా, శోభారాణి, స్వామి రావు, సదానందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి సాగు మెళకువల పై అవగాహన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



సేద్య విభాగ శాస్త్రవేత్త జె. విజయ్ శుక్రవారం వ్యవసాయ క్షేత్రంలో వరి సాగు మెళకువల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన చాలా మంది రైతులు వరిసాగు వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఇప్పటికే నార్లు పోసుకునే సమయం దాటిపోయినందున నేరుగా విత్తుకునే వరి సాగు చేపట్టడం చాలా లాభదాయకం అని అన్నారు. ఈ పద్ధతిలో సాగు చేసుకోవాలనుకునే రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఉపయోగించి నేరుగా విత్తే (బురద పదనులో వెదజల్లడం, డ్రం సీడర్ పద్ధతి) పద్దతులలో ఆగష్టు మొదటి వారం వరకు సాగు చేసుకోవచ్చని అన్నారు. వరి సాగులో స్వల్ప కాలిక రకాలు (120-125 రోజులు) సన్న గింజ రకాలు, తెలంగాణ సోన (ఆర్ఎన్ఆర్-15048), కూనారం రైస్-2 (కెఎన్ఎం-1638), డబ్ల్యూజిఎల్-962 దొడ్డు గింజ రకాలు, జగిత్యాల రైస్-1 (జెజిఎల్-24423), కూనారం సన్నాలు (కెఎన్ఎం-118), ఎంటియు-1010 రకాలు ఉన్నాయని అన్నారు. నాటు విధానం లాగానే పొలాన్ని దమ్ము చేసుకోవాలి, పొలంలో ఎత్తుపల్లాలు లేకుండా సమంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. దమ్ము చేసుకున్న పొలంలో వెదజల్లే పద్ధతికి ఎకరాకు 8-10 కిలోల విత్తనం డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకునప్పుడు 10-15 కిలోల విత్తనం సరిపోతుందని అన్నారు. డ్రం సీడర్ అద్దెకు లభిస్తుందని అన్నారు. మరిన్ని సలహాలు, సూచనల కోసం సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏడిఏ జి. సునీత, వ్యవసాయ అధికారి సిహెచ్. భూమిరెడ్డి, ఏఈఓ నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని చిన్న గుంటూరుపల్లిలో, అన్నంపల్లిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని, ప్రతి ఇంటి నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అవసరమైన మౌలిక సదుపాయాలు (విద్యుత్, నీరు, రోడ్లు) అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, తగిన మార్గ దర్శకాలను పాటిస్తేనే లక్ష్యాన్ని సకాలంలో చేరగలమని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే లబ్ధిదారులు గృహ ప్రవేశం చేయగల పరిస్థితులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ, పంచాయితి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు

వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు

ముమ్మరంగా వాహన తనిఖీలు



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని వెల్తూర్లపల్లి గ్రామంలో శుక్రవారం ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సోమవారం నుంచి మొదలుకావడంతో వాహన తనిఖీలు చేపట్టారు. మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి మండలంలో ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. రాకపోకలు సాగిస్తున్న వాహనాలను, ప్రయాణి కుల లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలు, వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లా డుతూ.. అపరిచిత వ్యక్తులకు ఎవరూ ఆశ్రయం కల్పించరాదని, అనుమా నాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బందీలు పాల్గొన్నారు.




# డ్రై డే లో పాల్గొన్న ఎంపిడివో బాబు, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణ్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడివో) గుండె బాబు, కమలాపూర్ మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. వసతి గృహంలోని గదులు, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను కూడా పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి ఎస్. లక్ష్మణ్ తో కలిసి ఉప్పల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా వారు డ్రై డే సందర్భంగా పలు గృహాలలో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల నివారణ చర్యల గురించి చర్చించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు అందించారు. పలు గృహాలలో వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో గుండె బాబు మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా మండలంలోని అన్ని గృహాలలో డ్రై డే నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని, తద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మార్పులు చేయాలని వినతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



నిరుపేదలు గతంలో తమ సొంత స్థలంలో బేస్ మెంట్ నిర్మాణం చేసుకున్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పించాలని, నిబంధనలలో మార్పులు చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇంటి నిర్మాణం కోసం అప్పులు తీసుకుని వచ్చి బేస్ మెంట్ వరకు కట్టుకున్నారని, వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం లేదని అన్నారు. దీని వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందలేక పోతున్నారని, అటువంటి వారికి సడలింపు ఇవ్వడం ద్వారా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, ఎండి. ఖాలిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో వెట్టి చాకిరీ : బడి పిల్లలే పనిపిల్లలుగా మారుతున్న వైనం

- ♦ లక్షల్లో తల్లిదండ్రుల నుండి ఫీజులు వసులు చేసేది ఇందుకోసమేనా?
- ♦ చైతన్యపాఠశాల తీరు వివాదాస్పదం
- ♦ డివైఎఫ్ఐ నాయకుల ఆరోపణ





**గోదావరిఖని, ప్రభాతవార్త:**

విద్యార్థుల తో వెట్టి చాకిరి చేయిస్తున్న ఘటన పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల లో వెలుగు చూసింది. దీనిపై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి. హంగులు ఆర్భాటాలతో తల్లిదండ్రులను ఆకర్షించే ప్రకటనలతో మీ పిల్లల భవితకు బంగారు బాటలు వేసే బాధ్యత మాది అని వారి చేత లక్షలల్లో కూడా అప్పులు చేయించి వారి పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తూ ఉంటే విద్యార్థులచే పాఠశాల పనులు చేయించుకుంటున్న దౌర్భాగ్య స్థితి గోదావరిఖని సప్తగిరి కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో కనిపిస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు బాగుండాలని ఒకే ఒక్క ఆలోచనతో కార్పొరేట్ పాఠశాలల మాటలను నమ్మి లక్షల్లో స్కూల్ ఫీజులు యూనిఫామ్, బుక్స్, ట్రాన్స్పోర్ట్ ఇలా వేటికి ఎంత కట్టమంటే అంత అప్పు చేసి కడు తుంటే వారి పిల్లలతోటే స్కూల్ ఆవరణలో వెట్టి చాకిరి చేపించుకోవటం దుర్మార్గమన్నారు. పిల్లల్ని వారి తల్లిదండ్రులు పంపించేది పాఠాలు నేర్చుకోవడానికా లేకుంటే పాఠశాల ఆవరణలో పనులు చేయడానికా యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు సంబంధించి ఏ పనులున్నా కానీ కార్మికులను గాని పని వాళ్ళని పెట్టుకొని చేపియాలి కానీ పాఠాలు నేర్చుకునే పసిపిల్లలతోటి పాఠశాల ఆవరణ పనులు చేపియ్యడం ఏమిటని వాళ్ళు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పారిశ్రామిక ప్రాంతంలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న పూర్తిస్తాయిలో అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలపై సంబంధిత అధికారులు ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం ఎవరెన్ని ఫిర్యాదులు చేసిన మొక్కుబడిగా తనిఖీలు చేసి కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలకి వత్తాసు పలకడం పరిపాటిగా పారిశ్రామిక ప్రాంతంలో మారిందని దీని ఫలితంగానే కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయరనే ధీమాతోటి విచ్చలవిడిగా వారు ఆడిందే ఆట పాడిందే పాట పెట్టిందే ఫీజులు అనే పరిపాటిగా పారిశ్రామిక ప్రాంతం మారిందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. ఇటువంటి ఘటనలు సర్వత్ర తల్లిదండ్రులలో ఆందోళన కలిగిస్తుంది. కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకేరి పనులు చేయిస్తున్న సప్తగిరికాలనీ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతంలో పూర్తిస్థాయిలో అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై శాఖ పర్యమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి వార్త

## కనీస పెన్షన్ ను పెంచాలి

**సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ కి వినతిపత్రం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కనీస పెన్షన్ ని అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సభలో సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ కి కార్మికులు వినతిపత్రం అందజేశారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ10,000లకు పెంచాలని, అన్నిరకాల వ్యాధులకు ఉచిత అపరిమిత వైద్యం అందించాలని, తెల్ల రేషన్ కార్డులు పంపిణీ కొరకు ప్రభుత్వాలతో సింగరేణి యాజమాన్యంతో చర్చించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ వినతి పత్రం లో కోరారు.

## కామ్రేడ్ గోలివాడ నర్సన్న కు నివాళులు

**జోహార్లు అర్పించిన సిపిఐ నాయకులు**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



సిపిఐ సీనియర్ కార్యకర్త, జిడికె వన్ ఇంక్లైన్ సీనియర్ డెలిగేట్ కామ్రేడ్ గోలివాడ నర్సయ్య (98) శుక్రవారం ఉదయం అనారోగ్యం తో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కే.కనకరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్ లు జనగామ లో నర్సన్న ఇంటికి వెళ్ళి ఆయన భౌతికదేహం పై అరుణ పతాకం కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గోలివాడ నర్సయ్య మరణం పట్ల సిపిఐ, ఏఐటియుసి లు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతుందని వారు పేర్కొన్నారు. కామ్రేడ్ నర్సయ్య జిడికె వన్ ఇంక్లైన్ లో సీనియర్ లైన్‌మెన్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో సిపిఐ అనుబంధ ఏఐటియుసి యూనియన్ ఐన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో దివంగత మహానేత అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్‌రావు, అమరజీవి ఎం.నారాయణ, ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై గట్టయ్య ల నాయకత్వంలో కార్మికుల హక్కుల కోసం జరిగిన అనేక పోరాట కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సిపిఐ పార్టీ కి, ఏఐటియుసి యూనియన్ కు బలోపేతానికి కృషి చేశారని. సింగరేణి లో దాదాపు 35 సంవత్సరాలు పని చేసి, పదవి విరమణ అనంతరం జనగామ లో సిపిఐ పార్టీ కి సీనియర్ కార్యకర్త గా ఉంటూ తన పోరాట అనుభవాలు గ్రామ సిపిఐ కార్యకర్తలతో పంచుకునే వారని తెలిపారు. జనగామ లో సిపిఐ పార్టీ కి వెన్నంటి ఉండే నర్సన్న ఇక లేరు అనే బాధ ను వ్యక్తం చేస్తూ జోహార్లు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు అర్కటి శ్రీనివాస్, మేడి తిరుపతి, కలువల జగన్నాథం, కంది సత్యనారాయణ, గుండెబోయిన రాజయ్య, గ్రామస్తులు గుండబోయిన ఓదేలు, జనగామ రాజలింగం, గుమ్ముల అంజయ్య, గుమ్ముల రాములు, గుండెబోయిన గట్టయ్య, ఊదరి వెంకటి, నర్సయ్య కుటుంబ సభ్యులు రాజబాబు, లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు.

## 2వ బ్యాచ్ మహిళా రెస్క్యూ శిక్షణ ముగింపు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో 2వ బ్యాచ్ మహిళా రెస్క్యూ శిక్షణ ముగిసింది. ఇనిషియల్ రెస్క్యూలో 61 రోజుల పాటు 2వ బ్యాచ్ మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులు శిక్షణ తీసుకున్నారు. శుక్రవారం ముగింపు కార్యక్రమానికి రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు సర్టిఫికెట్స్, డ్రెస్ కోడ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొగలిగే నైపుణ్యం పెంపొందించుకోవాలని, విధినిర్వహణలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ రెస్క్యూ పోటీలకు సింగరేణి మహిళా టీం సభ్యులు సిద్ధంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మూర్తి, ట్రైనర్స్ కిషన్ రావు, శ్రవణ్, రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులు ఉన్నారు.

## 30వ డివిజన్‌లో మెగా వైద్య శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్‌లో ఆర్ష ఫౌండేషన్ అధ్యక్షులు బూడిద హర్ష ఆధ్వర్యంలో సన్ రైజ్ ఆసుపత్రి వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, న్యూరాలజీ, డెంటల్, స్కిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్క వెంకట్ గౌడ్, కైబెరం వేణు, దాసరి వెంకట్, రాహుల్, శ్రీను, వెంకటేష్, మీసా వికాస్, తనయ్, పవన్, రాజయ్య తదితరులున్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ హాజరై తల్లి పాల విశిష్టతను వివరించారు. తల్లిపాలు పట్టే విధానం వివరించి , వారికున్న అపోహలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మఇండ్ల పై తహసిల్దార్ కు వినతి

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓదెల మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీ వాటా ఎంత అలాగే కేంద్రం వాటా ఎంతనో చెప్పాలని అలాగే మన ప్రధానమంత్రి ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ఇల్లు కావాలని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద తెలంగాణ ప్రభుత్వానికి ఇండ్లు మంజూరు చేయగా దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టింది ఇందిరమ్మ ఇండ్లు పేరు తొలగించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వచ్చిన ఇండ్లకు నరేంద్ర మోడీ పేరు అలాగే వారి చిత్రపటాన్ని పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ పేరు పెట్టకపోతే బీజేపీ మండల శాఖ తరపున పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, జీదుల రాజయ్య, పోలోజు శ్రీహరి, మండల కార్యదర్శి కొత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బూత్ అధ్యక్షుడు రాచర్ల అశోక్, శాతల్ల కుమారు, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

**పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి పట్టణంలోని రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఓ మ్కుబెల్ షాప్ యాజమాని ఎస్ఆర్ఎస్పి కాలువల వెంబడి చెత్త వేసినందుకు మున్సిపల్ అధికారులు రూ.2వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్, వార్డు ఆఫీసర్లు శ్రీనివాస్, సుధీర్, కుమార్, సాగర్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

చొప్పదండి ప్రభాతవార్త



,చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో వారం రోజుల క్రితం గర్శకుర్తి లక్షి  మ్ర 80 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ చేయుటనందించి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు ఈ మేరకువారి కడు పేదరికం గడుపుతున్నారనీ తెలిసి  ఆయన 50 కిలోల బియ్యం అంద జేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానాపురం చందు మార్కెట్ చైర్మన్ కొత్తూరీ మహేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా బిసి ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ , రజక మండల సంఘం అధ్యక్షులు మావురపు రాములు బొడిగే తిరుపతి బొడిగే వెంకట్ పాల్గొన్నారు

## ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థికి అభినందనలు


చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో2024 2025 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థి దీకొండ యశ్వంత్ మహబూబ్ నగర్ లోని త్రిబుల్ఐటీలో సీటు సాధించినాడని చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి త్రిబుల్ ఐటీ సీటు సాధించిన ఏకైక విద్యార్థి అశ్వంత్ అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపినారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అశ్వంత్ చురుకైన, క్రమశిక్షణ గల నిరుపేద విద్యార్థి అని ఇష్టంతో చదువుడం వల్ల తను అనుకున్న లక్ష్యాన్ని సాధించినాడని తెలిపారు. అశ్వంత్ ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచన చేసినారు. అశ్వంత్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాష,వీరెందర్, శారద,సమత, క్రిష్ణ, లక్ష్మి, వేణుమాధవ్, ఫర్జానా పాల్గొన్నారు.

## మల్యాల పి హెచ్ సి ని సందర్శించిన ఆరోగ్యశాఖ డైరెక్టర్

మల్యాల, ప్రభాత వార్త



మల్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు, మాతా శిశు ఆరోగ్య సమీక్షలపై ఆరా తీశారు, అంతేకాకుండా పి.హెచ్.సి పరిధిలో అందిస్తున్న వివిధ ఆరోగ్య సేవలు, నాణ్యత, సౌకర్యాలను ఆయన పరిశీలించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రోగులకు మెరుగైన సేవలను అందించి ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లోపం లేకుండా, వైద్య సిబ్బంది వ్యాధుల నివారణ రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు, ఆయనతోపాటు జగిత్యాల జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్, ఉప వైద్యాధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్ ,అర్చన, సత్యనారాయణ ,మల్యాల వైద్యాధికారి మోనిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి...

ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాకర్ వార్త.** భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు కొమరం భీం విగ్రహ ఆవరణలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో, గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొంది.వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ విభజన వల్ల పార్లమెంట్ నియోజకవర్గం మహబూబాబాద్ వెళ్లిపోవడం వల్ల, మహబూబాబాద్ లో బంజారా సామాజిక వర్గానికి చెందిన వారే ఎంపీలు అవుతున్నారని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల పోటీ చేసే అవకాశం కనుచూపు మెరలో



కనబడడం లేదని ఆయన అన్నారు.గత ప్రభుత్వం బంజారా సామాజిక వర్గాన్ని ఆకట్టుకునేందుకు కొత్తగూడెం కేంద్రంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని,ఈ దేశంలో అన్ని వర్గాల కంటే ఆదిమ జాతులే వెనకబడిపోయారని ఐక్యరాజ్యం సమితి సైతం స్పష్టం చేసిందని తెలిపారు.ఆదిమ జాతులని విద్యారంగంలో ముందుకు రాణించేందుకు భద్రాచలం కేంద్రంగా నాయకులు మంజూరు చేస్తే,భవిష్యత్ తరాలు పోలవరం లాంటి పెను విపత్తుల నుండి తమను తాము కాపాడుకునేందుకు న్యాయ కళాశాల ఎంతో కొంత మెట్టుగా నిలబడుతుందని సొంది.వీరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాచలం కేంద్రంగా ఏ కళాశాల ఏర్పాటు చేయకపోతే, భవిష్యత్తులో సంఘాల ఐక్యతతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోండ్వన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి, జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ఉయిక శంకర్,ఆదివాసి నవనిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,కుంజ మహేష్,అదివాసి లాయర్ చింత సమ్మయ్య,మహిళా నాయకురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు మండలంలోని దేవగిరి పట్నం మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు.స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.ఈ కార్యక్రమంలో ప్రిసిపాల్ శ్రీలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రభాతవార్త, వెంకటాపూర్ (రామప్ప):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల కళాశాలను తహసీల్దార్ గిరిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల పరిసరాలతో పాటు టీచర్స్, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. అదేవిదంగా విద్యార్థులకి అందించే భోజనాన్ని సైతం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ గిరిబాబు మాట్లాడారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అదేవిధంగా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలని, ముఖ్యంగా వర్షాకాలంలో విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా కళాశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు టీచర్స్ నిరంతరం కృషి చేయాలని, కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ విజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ వందన తదితరులు ఉన్నారు.

చొప్పదండి వార్త



## కురుమ సంఘం అధ్యక్షునిగా పెద్ది బక్కయ్య

చొప్పదండి ప్రభాతవార్త,



కురుమ సంగం అధ్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన పెద్ది బక్కయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు సంఘ సభ్యులు అందరూ శుక్రవారం సమావేశమై కుర్మ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు ఉపాధ్యక్షులుగా బండారి రాజేశం మెంబెర్స్ గా పెద్ది శంకర్, పెద్ది రాములు, ఇరుమాండ్ల లచ్చయ్య,గుంటి రాజయ్య కచ్చు శ్రీనివాస్ గారిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ కౌన్సిలర్ ప్రణీత రాజన్నల రాజు డైరెక్టర్ గోస్కులా కొమురయ్య,యూత్ అధ్యక్షులు జిట్టా కుమార్, కుల పెద్దలు బీరయ్య రవి,ప్రదీప్, సతీష్ లు మరియు కుల పెద్దలు పాలుగోన్నారు

## కరీంనగర్ నుండి మంచిర్యాల వరకు ఎక్స్ప్రెస్ బస్సులు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త,




కరీంనగర్ నుండి మంచిర్యాల వరకు టీఎస్ ఆర్టీసీఎక్స్ప్రెస్ బస్సు లను ప్రారంభించినట్లు కరీంనగర్ టు డిపో మేనేజర్ ఎం శ్రీనివాస్ తెలిపారు ఈ బస్సులు చొప్పదండి ధర్మారం వెలుగటూర్ లక్షెట్టిపేట మీదుగా మంచిర్యాల చేరు కుంటాయని తెలిపారు ఉదయం 5 గంటల నుండి ఈ బస్సులు కరీంనగర్ నుండి ప్రారంభం అవుతాయని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు

## నూతన వైద్యశాలను ప్రారంభించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

మెరుగైన వైద్య సేవలు అందచేయాలని వైద్యులకు సూచన

**ప్రభాతవార్త ఏటూరునాగారం ఆగస్టు 1:** ఏటూరునాగారం మండల కేంద్రంలో నూతన శుక్రవారం """సూర్య"""  నూతన వైద్యశాలను,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య.ప్రారంభించారు. అనంతరం సూర్య మాట్లాడుతూ,, వెనకబడి ఉన్నటువంటి ఆదివాసి గిరిజన ప్రాంతంలో ఇలాంటి ఒక ఆధునికతతో ఆసుపత్రి ఏర్పాటు చేయటం ఆనంద దాయకం అని అన్నారు . ఇక్కడ ఉన్న పేద ప్రజలకు, వెనకబడిన గూడాలకు మెరుగైన సురక్షి తమైన వైద్యాన్ని అందిస్తూ, వైద్యులు ఎల్లవేళలాఅందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు ప్రభుత్వం పరంగాకూడా ఎలాంటి అవసరమైన సత్వరమే స్పందిస్తుంది అని,మేము కూడా ఎప్పుడూ మీకు,మా ప్రజలకు అందుబాటులోనే ఉంటామని, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అందజేస్తామనీ అన్నారు ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఇర్సవడ్ల. వెంకన్న, కన్నాయిగూడెం మండల అధ్యక్షులుఅఫ్సర్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వ.అక్షి త్,యూత్ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగద్దల.నవీన్,యూత్ టౌన్ ప్రెసిడెంట్ బండారి. లక్కీ,మాజీ వార్డు సభ్యులుహనుమంతు, కిరణ్, సంపత్, తరుణ్, గణేష్, సాయి, ఉమ్మనేని. రమేష్, రిజ్వాన్, ఎల్లేష్, రాకేష్, కళ్యాణ్, రమేష్, సాంభ, అఖిల్ మరియు తదితర నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# ఘనంగా సురమ్మతల్లికి బోనం సమర్పించిన గ్రామస్తులు

## సూరమ్మ పండుగ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలకేంద్రంలోని అన్ని కులసంఘాల ఆధ్వర్యంలో రుద్రంగి అటవీ ప్రాంతంలో వెలసిన సురమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సురమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమన్నీ ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తన చిన్ననాటి నుంచి సూరమ్మ పండుగలో పాల్గొనే వాడినని గుర్తు చేశారు. సూరమ్మ అమ్మ వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో అటవీప్రాంతంలో వెలసిన సురమ్మ తల్లికి బోనాలు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో సురమ్మ



పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సురమ్మ తల్లి దీవెనెలతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు రైతులు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ,గడ్డం స్వామి,అన్ని కుల సంఘాల సభ్యులు గ్రామస్థులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

---

# ఎల్లంపల్లి కాలువ రోడ్డును ధ్వంసం చేసిన పై చర్యలు తీసుకోవాలి

చందుర్తి,ఆగస్ట్ 01 : ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులోని ఎల్లంపల్లి కాలువ రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మల్యాల గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. చందుర్తి మండల కేంద్రం శివారులోని 450 ట్యాంక్ నుండి ఆర్ బి సి క్రేనాల్ దాని పక్కన ఉన్న రోడ్డును గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ధ్వంసం చేయడంతో పాటు తమను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. మల్యాల గ్రామానికి చెందిన పత్తిపాక మల్లయ్య,జంగిలి తిరుపతి, జంగిలి రమ లకు మల్యాల గ్రామ రెవెన్యూ శివారులోని గల సర్వే నెం 54లో విస్తీర్ణం 39 గుంటలు గల దానిలో 17 గుంటలు మల్లయ్యది, 12 గుంటలు జంగిలి తిరుపతిది, 10 గుంటలు జంగిలి రమ ఉండగా, భూమిని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాల్వ పనుల నిర్మాణంలో భాగంగా ఇచ్చినారు. కాల్వ పక్కన ఉన్న కొంత మంది రైతుల భూమి కూడా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 450 టాంక్ ఆర్ బి సి కెనాల్ కింద పోయినది. అట్టి భూమిలో నుండి ఆర్ బి సి కెనాల్ తో పాటు రోడ్డు ప్రాజెక్ట్ వారు వేసినారు. కొందరు రైతుల రోడ్డును, ప్రాజెక్ట్ కాల్వను ధ్వంసం చేశారు. ఈ విషయం రెవెన్యూ , శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోయారు. కాగా రోడ్డు నుండి మీరు వస్తే చంపేస్తామంటూ బెదిరిస్తూ, బూతులు తిడుతున్నారన్నారు.కాల్వను ధ్వంసం చేసి, బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

---

# రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు

## - వేములవాడలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని హోటల్స్‌కు నోటీసులు
## - రూ.30వేల భారీ జరిమానా

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లాలోని పలు రెస్టారెంట్లలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా వేములవాడలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని హోటల్స్‌పై దాడులు చేపట్టి నోటీసులు, రూ.30వేల భారీ జరిమానా విధించారు. రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మఇయ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్స్ పి.రోహిత్ రెడ్డి, ఎస్.శ్రీషిక, పి.స్వాతి, వి.అకింత్ రెడ్డిలతో కూడిన బృందం వేములవాడ మండల కేంద్రంలో గల తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడంతో, పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, అపరిశుభ్రంగా ఉన్న రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించారు. ఎగ్జాస్టర్ ఫ్యాన్స్‌పై నూనెతో కూడిన నూనె, దుమ్ము దూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్, హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడం, అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము, దూళి, ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన ఉడికిన గుడ్లు, హానికర రసాయనాలతో కూడిన కృత్రిమ రంగులను బిరియాని, ఇతర ఆహార తయారీకి ఉపయోగించడం గుర్తించారు. రెస్టారెంట్‌లో 20వేల 500 రూపాయల ఇలువ గల సుమారు 70కిలోల నిల్వ ఉంచి మాసం, కాలం చెల్లిన టీ పౌడర్, ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫెన్స్ కలిగిన కాజు, మసాలా పొడులు, మిగిలి ఉంచిన బిర్యాని, ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి, అక్కడికక్కడే ధ్వంసం ఏయించారు. ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘన ప్రకారం వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులచే 30వేల జరిమానా విధించి, రెస్టారెంట్‌ను తదుపరి రెక్టిఫికేషన్ చర్యల నిమిత్తం తాత్కలింకగా మూసివేయించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ ఉల్లంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

---

# రాజన్న ఆలయంలోని పలు విభాగాలను పర్యవేక్షించిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని ముఖ్యమైన విభాగాలను ఈఓ రాధాబాయి శుక్రవారం పర్యవేక్షించారు. ప్రసాదాల తయారీ విభాగం, ప్రసాద విక్రయ విభాగం, ప్రొటోకాల్ విభాగంలో తనిఖీలు చేశారు. ప్రసాదాలకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, భక్తుల సమాచార కేంద్ర విభాగంలోని రిజిస్టర్ల నిర్వహణ, ప్రసాద విక్రయ విభాగంలో టికెటింగ్ సిస్టం సక్రమంగా నిర్వహణ జరగాలని ఉద్యోగులకు సూచిం చారు. భక్తుల సమాచార కేంద్ర విభాగానికి వచ్చే భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రసాదం నాణ్యతలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటించాలని సూచించారు.



---

# యూరియా అక్రమంగా దాచిపెట్టిన..రవాణా చేసిన కఠిన చర్యలు

## ◗ఎస్.ఐ బి శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని రుద్రంగి ఎస్ఐ బి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని ఎస్ఐ శ్రీనివాస్ తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన , బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యవసాయ అధికారులు సూచించిన దాని ప్రకారం రైతులు యూరియా వాడుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు యూరియా వాడిన ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మూడపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

చందుర్తి ఆగస్టు 1 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లిలో శుక్రవారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాన్ని నిర్వహించారు, తల్లిపాల వారోత్స వాలు కార్యక్రమంలో



భాగంగా గర్భవతులకు బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవల గురించి వివరించారు. అలాగే చిన్నారులకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రాధిక,పద్మ గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిరక్ష్యం వహిస్తున్న కార్యదర్శులపై విచారణ?

ప్రభాతవార్త కొనరావుపేట:

పంచాయతీ కార్యదర్శులు తమ విధులలో నిరక్ష ్యం వహించారని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ నుండి మండల పరిషత్ అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశాలు వచ్చినట్టు సమాచారం మండలంలోని కొందరు పంచాయతి కార్యదర్శులు తమ విధులు సక్రమంగా నిర్వహించక ఫేక్ ఐడిని సృష్టించారని వాటిపై విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని కమిషనర్ కోరారని సమాచారం

# నేడు మంత్రి శ్రీధర్ బాబు చే పలు అభివృద్ధి పనులు ప్రారంభం



**మంథని,ప్రభాతవార్త:**

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం మంథని నియోజకవర్గం లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.ఉదయం 8గంటలకు మలహర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో రూ.50 లక్షల నిధులతో నిర్మించిన నూతన పిఎసిఎస్ భవనాన్ని రూ.20 లక్షలకు నిధులతో నూతన గ్రంధాలయం భవనాన్ని,రూ.15 లక్షలతో సిసి రోడ్లను, ప్రారంభోత్సవం,తహసీల్దార్ ఆఫీస్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేయనున్నారు.ఉదయం 9:00 గంటలకు ఎగ్లాస్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నూతనంగా 2కోట్ల 70 లక్షలతో నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9:30 లకు మంథని మున్సిపాలిటీ పరిధిలో 6 కోట్ల 70 లక్షలతో నిర్మించిన మంథని పెట్రోల్ బంక్ ఏరియా,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డు నూతనంగానే నెలకొల్పబడిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభోత్సవము చేయనున్నారు. ఉదయం 10:00 గంటలకు సింగరేణి సిఎస్ఆర్ కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్స్ మెటీరియల్స్ ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్ లోని ప్రభుత్వ హైస్కూల్ లో మంత్రి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయనున్నారు .అటవీ శాఖ మునిసిపల్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30లకు మంథని మండల పరిషత్ కార్యాలయం వద్ద నమూనా ఇందిరమ్మ ఇంటిని, మంథని మునిసిపాలిటీలో త్వరలో 20 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నిర్మించబోతున్న 410 ఇల్లులకు పైలాన్ శంకుస్థాపన మంత్రి చేతుల మీదుగా ప్రారం భోత్సవం చేసి అక్కడే ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల నుండి నూతన గ్రామ పంచా యతీ భవనాలకు కోటి 40 లక్షలతో మంథని మండలం లోని అడవి సోమనపల్లి, ఖానాపూర్, మల్లేపల్లి, అరెంద,గోపాల్‌పూర్, ఉప్పట్ల, తోట గోపయ్యపల్లి గ్రామపంచాయతీ నూతనభవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. 11:00 గంటలకు మంథని లోని మార్కెట్‌కమిటీ కార్యాలయం వద్ద నూతన ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్ , పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 12:00 గంటలకు మంథని గంగాపురి వద్ద ఆర్ఆర్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్ నాలుగు మండలాల లబ్ధిదారులకు , అన్ని మండల 308 సిఎంఆర్ఎఫ్ (కోటి 8లక్షలు విలువ చేసే) చెక్కులు, 14 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు మంథని ఆర్ఆర్‌గార్డెన్ లో మంత్రి చేతుల మీదుగా అందజే యనున్నారు. అక్కడే ఇందిరా మహిళాశక్తి ఆధ్వర్యంలో నిర్వహించే సెలబ్రేషన్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామం లో 2 కోట్ల 60 లక్షల నిధులతో నిర్మించిన కల్వచర్ల నుండి లొంక కేశారం వరకు దిది రోడ్డు ప్రారంభోత్సవం చేయనున్నారు.3:00గంటలకు కమాన్ పూర్ లోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతన ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు.

## మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**మంథని,ప్రభాతవార్త :**



మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను పెద్దపెల్లి జిల్లా మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఫిషరీస్ కార్యాలయంలో రాష్ట్ర మత్స్య పరిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ముకుమ్మడిగా కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం ఉండడంతో చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాపస్ పంపించడం జరిగిందన్నారు.ఈ యేడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టీ మత్స్యకారులకు తోడుగా ఉండాలని రాష్ట్ర చైర్మన్ ను కోరమన్నారు.మా సమస్యలను విన్న రాష్ట్ర చైర్మన్ సాయికుమార్ సానుకూలంగా స్పందించారన్నారు. గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.మత్స్యకార్మికులకు కొత్త పథకాలు పెట్టీ ప్రోత్సహిస్తామని హామీ ఇవ్వడం శుభ పరిమాణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావేని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, పొలవేని మొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వాహనదారుల రాకపోకలకు అంతరాయం

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి కురుమ పల్లె మీదుగా కొత్తూరు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా తుమ్మలు పిచ్చి మొక్కలతో నిండుకొని వాహనదారులకు ఇబ్బందిగా మారింది.మోడల్ స్కూల్ వెళ్లే ఆర్టీసీ బస్సు రోడ్డుపై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. కావున స్థానిక అధికారులు, నాయకులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు .

## భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం**

**మంథని రూరల్ , ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా మంథని మండలం కూచిరాజ్ పల్లి గ్రామానికి చెందిన నక్క వివేక్ నక్క శేఖర్ ప్రజాసంఘాల నాయకులతో కలిసి అదనపు కలెక్టర్ కు శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెద్దపల్లి జిల్లా మంథని మండలం బట్టుపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 53/అ1/1/1 లో విస్తీర్ణం ఒక ఎకరం భూమి పట్టాదారు మా నాన్న అయినా నక్క పోచం తండ్రి ఆశాలు పేరిట తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకం భూమి యజమాని హక్కు పత్రం పొంది ఉన్నప్పటికీని గత మూడు సంవత్సరాల నుండి బట్టుపల్లి గ్రామానికి చెందిన యాదవ కులానికి సంబంధించిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా మా భూమిని కబ్జా చేసి మాకు అడ్డుపడుతున్నారని మా భూమిని దున్నుకోవడానికి వెళితే మీకు భూమి ఎక్కడిది ఇష్టమైన రీతిలో దళితులమని తిడుతున్నారని మాపైన దాడులకు కూడా తిరగబడుతున్నారని అదనపు కలెక్టర్ కు వినతి పత్రంలో తెలియజేయడం జరిగింది మా తాత తండ్రుల నుండి వచ్చిన ఎకరం భూమిని అన్ని అర్హతలు కలిగి ఉన్న మాకు ఇవ్వాలని రెవెన్యూ అధికారుల చుట్టూ గత మూడు సంవత్సరాల నుండి తిరుగుతున్నామని అధికారులు సానుకూలంగా స్పందించిన కూడా భూమి కబ్జా చేసిన వ్యక్తులు దౌర్జన్యంగా దున్నుకుంటున్నారని తిరిగి మా భూమిని మాకు కబ్జాదారుల నుండి ఇప్పించగలరని దళిత కుటుంబం జిల్లా ఆదన కలెక్టర్ కు దళిత ప్రజా సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

## 3న సింగరేణి ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఈ నెల 3న గోదావరిఖనిలోని సింగరేణి ఉద్యోగులకు సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆర్జీ 1 అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కేర్ సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్‌చే ఈ వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. కార్డియాలాజిస్ట్, న్యూరోలాజిస్ట్, మెడికల్ గాస్టోలాజిస్ట్, యురోలాజిస్ట్ ఈ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ నెల 2లోపు రిజిస్ట్రేషన్ల కోసం సింగరేణి ఏరియాలో సంప్రదించాలని తెలిపారు.

# మంథని వార్త

## మా భూములు ఇచ్చేదే లేదు

**ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు నిరాకరించిన రైతులు**

**రామగిరి,ప్రభాతవార్త:**



ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కు తమ భూములు ఇవ్వమని రత్నాపూర్ గ్రామ రైతులు అధికారులకు తేల్చి చెప్పారు.శుక్రవారం రత్నాపూర్ గ్రామం లో ఇండస్ట్రియల్ ఏర్పాటు కు గ్రామసభ నిర్వహించారు.మంథని ఆర్డీవో సురేష్,తహసీల్దార్ సుమన్,ఏవో చిందం శ్రీకాంత్,ఇండస్ట్రియల్ జిల్లా జోనల్ అధికారి మహేశ్వర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడారు.చట్టపరిధి కి లోబడి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయానుందని ఇందు కోసం 203 ఎకరాల భూములు మేడిపల్లి పరిది లోని 63 మంది రైతుల నుంచి సేకరించామన్నారు.ఈ సందర్భంగా రైతులు మాత్రం తమ పంట భూములు ఇండస్ట్రియల్ పార్క్ కోసం ఇవ్వమని అధికార్ల కు తెగేసి చెప్పారు. అనంతరం తాము భూములు ఇవ్వమని 50 మంది రైతులు రాత పూర్వకంగా సంతకం చేసి ఆర్డీవో కు అందజేశారు. ఈ క్రమంలో సంవత్సరాలుగా మాకు జీవనోపాధిని కల్పిస్తున్న,మా బతుకు బండిని నడిపిస్తున్న మేము నమ్ముకున్న మా నేల తల్లిని దేనికోసమో,ఎవరి మెప్పు కోసమో మేము ఎవరికీ ఇవ్వబోమని ససేమిరా అనడంతో అధికార పార్టీకి చెందిన నాయకులకు, అధికారులకు, రైతులకు మధ్య వాగ్వాదం ఏర్పడింది. అక్కడే ఉన్నటువంటి రామగుండం పోలీస్ కమిషనరేట్కు సంబంధించిన పోలీస్ సిబ్బంది ఎలాంటి గొడవలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.ఈకార్యక్రమంలో అధికారులు, రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోండి

**కె.తరుణ్ కుమార్**

**రామగిరి , ప్రభాతవార్త :**



గనులవిస్తరణలో పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు.శుక్రవారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు.ముందుగా జి.ఎం కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు లతోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గనులలో, ఏరియాలో పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం రామగుండం కోల్‌మైన్ ఏర్పాటు కోసం సర్టిఫైడ్ కాంప్లాన్స్ రిపోర్టు లో భాగంగా జీడీకే10 ఇంక్లైన్, అడ్రియాల లాంగ్‌వాల్, ఓ.సి.పి2 ఉపరితల గనులను సందర్శించి గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడేందుకు చేస్తున్న పనులను పరిశీలించారు. అడ్రియాల లాంగ్వల్ గని ఆవరణ లో మొక్కను నాటారు.ఈకార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్‌ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ,జె.రాజశేఖర్,కె.జనార్ధన్,ఎన్విరాన్మెంటల్ డి.జి.యం పి.రాజారెడ్డి,ఏరియా సర్వేఅధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య,మేనేజర్లు కె.వి.రామరావు,సునీల్ కుమార్, సుధాకర్,కిషన్,రవికిరణ్, సురేష్, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కవిత శ్రీలత ఇండ్ల నిర్మాణ భూమి పూజలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేని విధంగా గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వబడే విధంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్వహణ చేపట్టే విధంగా రాష్ట్రంలో నాలుగు లక్షల ఇండ్ల నిర్మాణం ఈ సంవత్సరం చేప్పట్టబడడం హర్షించదగ్గ విషయం అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత దశాబ్ద కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది అని ఒక విధంగా గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగైందని గృహ నిర్మాణ శాకనే రద్దు చేశారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖని పున నిర్మాణం చేయడంతో పాటుగా 2025 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగు లక్షల నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాలు ఎవరు ఉండకూడదు అనే ప్రణాళికతో స్యాచిరేషన్ ప్రాతిపదికన అందరిని ఇంటి వారిని చేయాలని లక్ష్యంతోని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు పోవడం హర్షించదగ్గ అభినందించ దగ్గ విషయం అని ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన గాని స్యాచిరేషన్ ప్రాతిపదికన లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు రేషన్ కార్డు ప్రక్రియ గత దశాబ్దా కాలంలో మంజూరు చేపట్టడం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డు లేని ఎవరు వారికి అర్హత ప్రాతిపదికన మంజూరు చేయడం జరిగిందని సన్న బియ్యం పంపిణీ కానీ నిరుపేద వర్గాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం మహిళలకు ఉచిత రవాణా 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ఏవైనా అర్హత కలిగిన వారందరికీ కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతుందన్నారు ఇల్లు లేనటువంటి నిరుపేద వర్గాలను గుర్తించి నిర్మాణ కార్యక్రమాలు ఆరంభింప చేయడానికి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ప్రభుత్వ స్థలాలు కూడా అన్యాకాంతం కాకుండా కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని ప్రభుత్వ స్థలాలు కాపాడుకోవడంతో పాటు పర్యావరణాన్నీ కాపాడుకోవడం కూడా మన పై బాధ్యత ఉందన్నారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందన్న జున్ను రాజేందర్ ,శ్రీ రాముల గంగాధర్ కాంగ్రెస్ నాయకులు శీలం సురేందర్ మంగలారపు మైపాల్ మాజీ ఎంపీపీ మహేష్ కేతిరెడ్డి సత్తిరెడ్డి గంట మన్మోహన్ వంశీ శంకర్ మల్లారెడ్డి తిరుపతి రావు లవంగా లచ్చాం తదితర నాయకులు పాల్గొన్నారు

## నేడు లబ్ధిదారులకు చెక్కులు, నూతన రేషన్ కార్డులు పంపిణీ

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని లబ్ధిదారులకు వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం రోజున సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా మండలానికి సంబంధించిన పలు పథకాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ,నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయబోతున్నట్లు మండల తాసిల్దార్ కార్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు హాజరై కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా వారు కోరారు,

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన తునికి శ్రీనివాస్యువకుడు శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన తునికి శ్రీనివాస్ శ్రీరాముల పల్లె నుండి జగిత్యాల వైపు ద్విచక్ర వాహనం పై వెళుతున్నాడు. వెంగళాపూర్ ఎక్స్ రోడ్ వద్ద గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొనటంతో కింద పడ్డాడు అతనిపై నుండి వాహనం వెళ్లడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ జగిత్యాల లోని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో విధులు నిర్వహిస్తుంటాడు. విధులు ముగించుకొని ఇంటికి వచ్చాక వెంగలపూర్ ఎక్స్ రోడ్ కు దగ్గరలో మృతుడి తల్లి చిరు వ్యాపారం నిర్వహిస్తుండగా తల్లిని ఇంటికి తీసుకురావటానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మృతునికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు రెండు నెలల క్రితమే కవలలు జన్మించారు. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన వాహన వివరాలను సీసీ కెమెరాల ఫుటేజ్ లను చెక్ చేస్తూ సేకరిస్తున్నారు.

## ప్రజపాలనలో క్షేత్ర స్థాయి ఉద్యోగులకు న్యాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



ప్రజాపాలనలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి సీతక్కకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన సర్క్యులర్ 4779ను పూర్తిగా రద్దు చేయుట, ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయుట, విధి నిర్వహణలో చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షల ఎక్స్ గ్రేసియాచెల్లింపు, ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు వంటి సమస్యలు తీర్చినందుకు ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేసిన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఆర్డీ చంద్రశేఖర్, నాగన్న గౌడ్, ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.


## అంగన్వాడి సెంటర్లో తల్లి పాల వారోత్సవాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

పట్టణంలోని నెహ్రూనగర్ 5 వ అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు . తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నెహ్రు నగర్ అంగన్వాడి సెంటర్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి టీచర్ పద్మ మాట్లాడుతూ గర్భవతులు, బాలితలు , చిన్నపిల్లల తల్లులు కు తల్లి పాల యొక్క ఆవిష్యకత వివరించారు. ప్రసవము అయిన గంట లోపల పిల్లలకు ముర్రుపాలు తప్పకుండ పట్టించాలి అని అన్నారు . ముర్రుపాల లో బిడ్డ లైఫ్ టైం కి సరిపోయే ఇమ్యూనీటి ఫవర్ ఉంటుంది అని గర్భిణీలు కు తెలిపారు. మంచి పోషకహారము తీసుకోవాలి సరియైన టైం లో హెల్త్ చెక్కప్ లు టి టి లు తీసుకోవాలి అని అన్నారు. ఏఎన్ఎం సుమాంజలి ఆశా లు అనిత , అన్నపూర్ణ , మమత , నీరజ లు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## ప్రమాదకరంగా విద్యుత్ నియంత్రిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద గల విద్యుత్ నియంత్రిక చుట్టూ ఉన్న కంచె సరిగా లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. విద్యుత్ నియంత్రిక కు గతంలో విద్యుత్ అధికారులు కంచె ఏర్పాటు చేశారు .కొద్ది రోజుల క్రితం కంచె చెడిపోయి గ్యాప్ ఏర్పడటం కంచే చుట్టూ మొక్కలు పెరగటం పెరిగిన మొక్కలను తినడానికి వెళ్లి మూగ జీవాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. గతంలో జక్కుల కొమురయ్యకు చెందిన రెండు గొర్రె పిల్లలు విద్యుత్ నియంత్రికకు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. శుక్రవారం ఉదయం బోడపట్ల రాజయ్యకు చెందిన రెండు గొర్రె పిల్లలు నియంత్రికకు తగలడంతో విద్యుత్ షాక్ తో గుర్రై గాయాలయ్యాయి. విద్యుత్ అధికారులు స్పందించి కంచెకు మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## తల్లిపాల వారోత్సవాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

-ఐసిడిఎస్ సిడిపివో వీరలక్ష్మి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడి కేంద్రాలలో షెడ్యూల్డ్ ప్రకారం నిర్వహించాలని సిడిపిఓ వీరలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లకు సూచించారు. గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు చందోలిలో, ఇబ్రహీంనగర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు లొత్తునూరులో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల ను తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తూ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి, జానకి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, గొల్లపల్లి, ఇబ్రహీంనగర్ సెకార్ల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మం డలం ముచ్చర్ల గ్రామంలో 100 కె.వి డిటిఆర్ నూతన ట్రాన్స్ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణ రావు శుక్ర వారం ప్రారంభించారు. వ్యవసాయ భూముల వద్ద రైతులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ నివారించే లక్ష్యంగానూ తన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు సెస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేయాలి

◆ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా పూర్తి చేయాలి
◆రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి
◆పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
◆మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటన

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పాఠశాలలలో మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మండలంలోని నారాయణపూర్ ఎంపిపిఎస్,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, సుల్తానాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నారాయణపూర్ గ్రామంలోని హపాఠశాలల వద్ద శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి రాబోయే ఐదేళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మండలంలో 526 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, 94 ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్తయ్యాయని అన్నారు. చిన్న



కల్వల గ్రామం లో మంజూరైన 15 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల స్థలం లోకి నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణలో ఉండేలా చూడాలని అన్నారు. ఎరువుల గోడౌన్ లో స్టాక్ పరిశీలించిన కలెక్టర్ రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, ఎవరైనా రైతులు పాస్బుక్ తీసుకురాకుండా వస్తే వారిని తిరిగి పంపవద్దని వారు ఎక్కడ సాగు చేస్తున్నారు తెలుసుకొని కావాల్సిన ఎరువులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ఆసు పత్రిలో ఫార్మసీ, ఔట్ పేషెంట్ వార్డు, జనరల్ వార్డు, పిల్లల వార్డు, గర్భిణీ మహిళ లకు వార్డును పరిశీలించారు. ఆసుపత్రిలో నెల కు 29 ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన అదనపు సిబ్బంది, స్కాన్ మిషన్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి లో వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ బషీరుద్దిన్, మండల పంచాయతీ అధికారి సమీర్ రెడ్డి, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, పంచాయతీరాజ్ ఏఈ సచిన్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య , మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

▶చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాత వార్త:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, శుక్రవారం మల్యాల మండలం రామన్నపేటలో జరిగిన స్థానిక సంస్థల సన్నాహక సమావేశంలో పార్టీ శ్రేణులను కోరారు, ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా సమన్వయంతో పనిచేయాలన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్కరికి ఇవ్వని రేషన్ కార్డులను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అందజేసిందని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది అన్నారు, ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు పాటుపడాలన్నారు, ఈ సందర్భంగా రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు, అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సాయి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, నూక పెల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన రైతు భూమయ్య కుటుంబానికి 5 లక్షల రైతు బీమా చెక్కును అందజేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రెడ్డి, ఆది రెడ్డి ,లక్ష్మారెడ్డి, రామలింగారెడ్డి, శంకర్ గౌడ్,సతీష్ రెడ్డి, తిరుపతి ,శ్రీనివాస్ గౌడ్, రవి, రవి గౌడ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు

# ఇసుక కొరత లేదు

◆జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
◆లబ్ధిదారుల అవసరం మేరకు సమకూర్చాలి
◆ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు. పెద్దూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రిప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు కీలకం

-ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతులు వినియోగించడం ద్వారా నేరాలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చు
- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





నేరాల విచారణలో శాస్త్రీయ ఆధారాలు,ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతుల వినియోగం కీలకమని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు . నేర సంఘటన స్థలంలో ఆధారాల సేకరణ,భద్రత లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేసుల దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చున్నారు. శుక్రవారంజిల్లా పోలీస్ కార్యాలయంలో మెడికల్ కళశాల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలోని ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక శాస్త్రీయ విధానాల ద్వారా నేరాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ మరింత ప్రావీణ్యంతో ముందుకు సాగుతోందని,నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగుతున్న నేపథ్యంలో,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమన్నారు.ఇలాంటి శిక్షణల ద్వారా కేసుల విచారణలో మరింత నిష్ణాతులుగా తయారయ్యేలా పోలీస్ అధికారులకు, సిబ్బందికి దోహదపడతాయన్నారు.హత్యలు, ఆత్మహత్యలు , దొంగతనాలు, నేర సంఘటనలో ఆధారాలు ఏ విధంగా సేకరించాలి, ఏ ఏ ఆధారాలు సేకరించాలి,ఏ విధంగా భద్రపరచాలి,ఫోరెన్సిక్ ల్యాబరేటరికి ఎం ఎం పంపించాలనే అంశాలపై ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి ఫోరెన్సిక్ సైన్స్ పై అవగాహన కల్పించిన మెడికల్ కళశాల వైద్య బృందాన్ని అభినందించి మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరి, వైస్ ప్రెసిపల్ డా. లక్ష్మీ నారాయణ,డా. నిర్విష హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫోరెన్సిక్ మెడిసిన్, వినేయ్, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, ఎస్.ఐ లు అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు

## రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

2వ శ్రావణ శుక్రవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పలు ఆలయాలలో మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మహిళ మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ఒడి బియ్యాలు, కుంకుమార్చనలు, కదంబ పుష్పాలతో అర్చనలు చేశారు. శివాలయంలో మహాదేవునికి అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



సాయంత్రం మహిళలు లలిత పారాయణం చేసి అన్నపూర్ణ సమేత విశాల లక్ష్మి అమ్మ వారికి కదంబ పుష్పాలతో అర్చనలు చేసి అమ్మ వార్లకు కదంబ పుష్పాలు సమర్పించారు.

# గెలుపోటములు సహజం, కానీ క్రీడా స్ఫూర్తి తప్పనిసరి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

- క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం
- మెగా వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం
- విజేత జట్లకు బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:**

యువతను మాదకద్రవ్యాల ముప్పు నుంచి దూరంగా ఉంచుతూ,క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు ప్రోత్సహించాలనే ముఖ్య లక్ష్యంతో జగిత్యాల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా, విజయవంతం గా ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, ఏఆటలోనైనా గెలుపు, ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలి అన్నారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం మన చెంతకి చేరితుందని అని అన్నారు. ఇక్కడ కి వచ్చిన క్రీడాకారులు మంచి ప్రతిభ చూపించారాన్నారు. భవిష్యత్తు లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడాలని అన్నారు. స్పోర్ట్స్ కోటా తో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. సందర్భంగా గెలుపొందిన మొదటి మూడు జట్లకు షీల్డ్ ,నగదు బహుమతిని అందజేసి అభినందించారు. మెగా వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం చేయడం లో కృషి చేసిన పోలీస్ అదికారులు, సిబ్బంది టోర్నమెంటు కు సహకరించిన పీ ఈ టీ లకు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి షీల్డ్ ను అందజేసి అభినందించారు. ఏడు జట్లు పాల్గొన్న ఈ పోటీలో అర్హత సాధించిన మూడు జట్లను జిల్లా ఎస్పీ బహుమతులతో సత్కరించారు. మొదటి బహుమతి కోరుట్ల సర్కిల్ జట్టు కు ట్రోఫీ తో పాటు రు10000 నగదు బహుమతి రెండవ బహుమతి మెట్‌పల్లి సర్కిల్ జట్టు ట్రోఫీ రు 7000 నగదు బహుమతి, మూడవ బహుమతి ధర్మపురి సర్కిల్ జట్టు కు ట్రోఫీ 5000 నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల,మెట్పల్లి డిఎస్పీ లు రఘు చందర్,రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు వేణు, సైదులు,సి.ఐలు,అనిల్ కుమార్ సుధాకర్, కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,సురేష్ ఎస్.ఐ లు పోలీస్‌సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



దోమల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం నిర్వహిస్తున్న డ్రై డే, ఫ్రై డే కార్యక్రమ నిర్వహణ తీరును సంజయ్ గాంధీనగర్ లో ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా స్థానికులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. నిలువ ఉన్న మంచి నీళ్ళలో కూడా దోమల లార్వా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పూల కుండీలు, ఎయిర్ కూలర్లు, గోళాల్లో, పాత టైర్లలో ,కొబ్బరి చిప్పలలో నిలువ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మురుగు నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు. గాంధీనగర్ సింగరేణి పాటశాల సమీపంలో ఉన్న మరుగు దొడ్డి ఆవరణను మున్సిపల్ సిబ్బంది పరిశుభ్రం చేశారు. అనంతరం లక్ష్మీ పురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, వార్డు అధికారులు ,సానిటరీ జవాన్లు , మున్సిపల్ , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# క్యూబా ప్రజల స్ఫూర్తిని దెబ్బతీయాలని అమెరికన్ పాలకులు తీవ్ర ప్రయత్నాలు

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



క్యూబా ప్రజల స్ఫూర్తిని దెబ్బతీయాలని అమెరికన్ పాలకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి అన్నారు. గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు అనుబంధ రామగుండం కార్పొరేషన్ ఏరియా ప్లంబర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడారు. గత 60 ఏండ్లుగా అమెరికా దేశం క్యూబాపై అనేక రకాల ఆంక్షలు విధించిందని, అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. క్యూబా ప్రజలకు అండగా నిలబడాలని ఆగస్టు 1 నుండి 10 వరకు సంఘీభావ నిధి వసూలు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కరపత్రాలు విడుదల చేసి చేసి, సంఘీభావ నిధి సేకరించారు. అనంతరం రామగుండం కార్పొరేషన్ ఏరియా ప్లంబర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు సరిగొమ్ముల మధు, పంగా అంజయ్య, కోశాధికారిగా అన్నం కుమార్, ఉపాధ్యక్షులుగా తోట రాజబాబు, బద్రి శంకర్, సహాయ కార్యదర్శులుగా మేరుగు రమేష్, మద్దెల కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా డి.ప్రకాష్, కమిటీ సభ్యులుగా మొత్తం 11 మందితో కమిటీ ఎన్నికైంది. కాగా ఈ సమావేశంలో 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ స్కార్ఫ్ డే వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆర్జీ 1 ఆధ్వర్యంలో వరల్డ్ స్కార్ఫ్ డే దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక సెయింట్ ఫాల్స్ హైస్కూల్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్వెస్టిట్యూర్ సెరెమెని కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు స్కార్ఫులు ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ హై స్కూల్ డైరెక్టర్ ఫాదర్ షిబిన్ మ్యాథోస్ జాన్, హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి వాణి, గైడ్ కెప్టెన్ కె.లక్ష్మి కుమారి, స్కౌట్ మాస్టర్ కుమార్, కొత్తగూడెం నుండి డిసిఓ వి.వెంకటస్వామి, ఎఎస్ఓసి పి.సాయి నిరంజన్, స్థానిక సీనియర్ రోవర్ లీడర్లు కె.బుచ్చయ్య, దేవేందర్, గట్టు మల్లు, రామ్ చందర్, రాజయ్య, జి.కుమార్, సతీష్, ఎస్.జ్యోతి, నీలిమ పాల్గొన్నారు.

# ఈనెల 9న యజ్ఞోపవీతం, నూలుపోగు రథయాత్ర

**జయప్రదం చేయాలని కోరిన పద్మశాలి సేవా సంఘం నాయకులు**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



ఈనెల 9వ తేదీన నూలు పోగు రథయాత్ర, యజ్ఞోపవీత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండారి రాజమల్లు, బూర్ల దామోదర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పద్మశాలి సేవా, మహిళా, పోపా, యువజన సంఘాల ప్రతినిధులతో సంయుక్త సమావేశం మార్కండేయ కాలనీలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో యగ్నోపవీత కార్యక్రమం, నూలుపోగు రథయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నూలు పోగు రథయాత్ర కార్యక్రమం మార్కండేయ శివాలయం నుండి బయలుదేరి చౌరస్తా మీదుగా లక్ష్మినగర్, కళ్యాణ్ నగర్, చౌరస్తా మీదుగా గంగానగర్, పవరహౌస్, బస్టాండ్, మున్సిపల్ ఆఫీస్ నుండి మార్కండేయ శివాలయం వరకు వచ్చి మగ్గం పై నేచిన వస్త్రాన్ని ఆలయంలో మార్కండేయ స్వామికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు సిరిమల్ల జయ రాములు, పోపా అధ్యక్ష కార్యదర్శిలు వడ్డెపెల్లి దినేష్, ఆర్.ఎస్.మూర్తి, మహిళా గౌరవాధ్యక్షురాలు లలితాశ్రీ, యువజన సంఘం అధ్యక్షకార్యదర్శిలు మాటేటి సతీష్, బొద్దుల వేణు, కోశాధికారి అన్నల్ దాస్ శ్రీనివాస్, కానుగంటి నారాయణ, ముడుతనపెల్లి సారయ్య,పోరండ్ల శారద, తౌటం శాంతి, కొండి లక్ష్మీపతి, గోసిక సత్యం, తుమ్మ కొమురయ్య, గోలి నాగేశ్వర్ రావు, దీకొండ సత్యనారాయణ, పోరాండ్ల కొమురయ్య, వోడ్నాల సుధాకర్, తాటికొండ రవీందర్, పరికిపండ్ల రామస్వామీ, నూలుపోగు రథయాత్ర నేతన్నలు బండి రాజన్న, తాటికొండ రాజమోళి, నంబయ్య, గుడెల్లి వెంకటి పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సిపిఐ, ఎఐటియుసి సీనియర్ కార్యకర్త రొంటాల లింగయ్య తల్లి రొంటాల నర్సమ్మ (85) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు గోదావరిఖని సీతానగర్‌లో ఉన్న లింగయ్య ఇంటికి వెళ్ళి వారి తల్లి నర్సమ్మ భౌతిక దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటెటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, సిపిఐ నాయకులు కలవల జగన్నాథం, టిఆర్.సుందర్ రాజ్ తదితరులు ఉన్నారు.

# జూన్‌లో 104శాతం బొగ్గు ఉత్పత్తి

**సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



జూన్‌లో సింగరేణి ఆర్జీ 1 నుంచి 104శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని జిఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడిరచారు. జూన్ నెలలో 3,20,900 టన్నులకు గాను 3,33,925 టన్నులతో 104 శాతం ఉత్పత్తి సాధించామని చెప్పారు. జిడికె 1, 3వ గని నుంచి 13,262 టన్నులు, జిడికె 2, 2ఎ గని నుంచి 12,432 టన్నులు, జిడికె 11వ గని నుంచి 73,142 టన్నులు, జిడికె ఓసిపి 5 నుంచి 2,60,783 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని రానున్న రోజుల్లో కొనసాగించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఓటూజిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ జితేందర్ సింగ్, ఇతర అధికారులు ధనలక్ష్మి బాయి, వీరా రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్ తదితరులున్నారు.

# క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలి

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



పౌరులకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ వార్డు అధికారులకు సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పౌర సేవలకు ప్రప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నగర పాలక సంస్థ నిర్వహణకు మూలమైన ఆస్తిపన్ను , ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల ను లక్ష్యానికి అనుగుణంగా పెంచాలని అన్నారు. మొండి బకాయల వసూళ్లకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచి పని తీరు కనబరిస్తే పదిహేనవ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కూడా నగర పాలక సంస్థ కు మంజూరయ్యే అవకాశం వుందని అన్నారు . ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , వార్డు అధికారులు పాల్గొన్నారు.